303459

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA * MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ బుధవారం 4—11—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 210 6 పుటలు 12 పైసలు

ప్రముఖ దినపత్రిక
భారతి
చదవండి

ఆంధ్రపత్రిక
సారస్వతానుబంధంలో
గణదేవత
చదువుతున్నారా?

తెలంగాణా మైన మన నాయకత్వం రుద్దడం సమంజసం కాదు

శ్రీ సంజీవరెడ్డి విస్పష్ట ప్రకటన

ఆ ప్రాంతం వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే నాయకత్వం రూపొందాలని స్పష్టీకరణ

విజయవాడ, నవంబరు 3

తెలంగాణా వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే నాయకత్వం రూపొందాలని, అంతవరకు వారి వ్యవహారాలలో మనం జోక్యం కలుగజేసుకోనడంకాని, వారిపైన బలవంతాన మన నాయకత్వాన్ని రుద్దడంకాని సమంజసంకాదని సంస్థాకాంగ్రెస నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిచ్చట ప్రకటించారు.

విజయవాడ ఫిల్మ్‌ఛాంబర్‌లో జరిగిన రైతు మహాసభలో ప్రసంగిస్తున్న శ్రీ సంజీవరెడ్డి, శ్రీయుతులు పెండేకంటి వెంకటసుబ్బయ్య, ప్రగడ కోటయ్య, ఎం. వి. ఎస్. సుబ్బరాజు, ఎ. చిదంబరరెడ్డి గార్లను కూడా నేడికడ చూడవచ్చు.

పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల్లో వారం రోజుల పర్యటన అనంతరం ఫిల్మ్‌ఛేంబర్‌లో జరిగిన విలేఖరులగోష్ఠిలో శ్రీ సంజీవరెడ్డి ఈ ప్రకటన చేశారు.

మీ ప్రసంగాలలో ఎక్కడా తెలంగాణావిషయమై ప్రస్తావించలేదని ఆంధ్రపత్రికవిలేఖరి ప్రశ్నించగా అది గ్రహ సమస్య అని దానిలో ప్రస్తుతం ఎందుకు మనం జోక్యం కలిగించుకోవాలి అని ఆయన ప్రశ్నించారు.

తెలంగాణావ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేనాయకత్వం రూపొందాలని అంతదాకా వారి వ్యవహారాల్లో మనం జోక్యం కలుగజేసుకోటంగాని, వారిపై బలవంతానా నాయకత్వాన్ని రుద్దటంకాని సమంజసంకాదన్నారు.

అందుకనే సంస్థా కాంగ్రెసు ఆంధ్ర జిల్లాలకు ఒకరాష్ట్ర కాంగ్రెసును, తెలంగాణా ప్రాంతానికి ఒకరాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేశారని ఆయన తెలియజేశారు.

అందువల్ల ఆ ప్రాంతీయులు అభ్యర్థిస్తే అక్కడకు పోవచ్చునని ఈలోపు యిక్కడ చాలా సమస్యలున్నాయని ఆయన వివరించారు.

పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల్లో వారం రోజుల పర్యటన అనంతరం ఫిల్మ్‌ఛేంబర్‌లో జరిగిన విలేఖరులగోష్ఠిలో శ్రీ సంజీవరెడ్డి ఈ ప్రకటన చేశారు.

మీ ప్రసంగాలలో ఎక్కడా తెలంగాణావిషయమై ప్రస్తావించలేదని ఆంధ్రపత్రికవిలేఖరి ప్రశ్నించగా అది గ్రహ సమస్య అని దానిలో ప్రస్తుతం ఎందుకు మనం జోక్యం కలిగించుకోవాలి అని ఆయన ప్రశ్నించారు.

తెలంగాణావ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేనాయకత్వం రూపొందాలని అంతదాకా వారి వ్యవహారాల్లో మనం జోక్యం కలుగజేసుకోటంగాని, వారిపై బలవంతానా నాయకత్వాన్ని రుద్దటంకాని సమంజసంకాదన్నారు.

అందుకనే సంస్థా కాంగ్రెసు ఆంధ్ర జిల్లాలకు ఒకరాష్ట్ర కాంగ్రెసును, తెలంగాణా ప్రాంతానికి ఒకరాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేశారని ఆయన తెలియజేశారు.

అందువల్ల ఆ ప్రాంతీయులు అభ్యర్థిస్తే అక్కడకు పోవచ్చునని ఈలోపు యిక్కడ చాలా సమస్యలున్నాయని ఆయన వివరించారు.

ఎం. బి. బి. ఎస్. అడ్మిషన్లు

వారంలోగా ప్రారంభం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, నవంబరు 3 : ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణులయిన విద్యార్థులకు వైద్య కళాశాలలో అడ్మిషన్లు పరిమితం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలు దాఖలు చేయడానికి రాష్ట్రప్రభుత్వం సమాయత్తమవుతున్నది. సుప్రీంకోర్టు తమ నిర్ణయంచేసేలోగా రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పును పాటించగలదని తెలుస్తున్నది.

ప్రవేశ పరీక్షలలోను క్వాలిఫయింగ్ పరీక్షలలోను అభ్యర్థికి వచ్చిన మార్కులపైన్లేట్లకు పెలక్షను జరుగుతుంది

రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాయాలకోసం గల నాలుగు వైద్య కళాశాలలో అడ్మిషనులు ఒకవారంలో ప్రారంభం కావస్తున్నవి అవుతున్నాయి

పెలక్షను విషయంలో ప్రభుత్వ నిర్ణయాలపై విద్యార్థులు హైకోర్టులో దావా వేసినందున ఈ వివాదాస్పదం నాలుగునెలలు జాప్యం అవుతుంది.

సమితిఆహారసంస్థచే భారత్‌కు రు. 15 లక్షల సహాయం

దేశంలో నాలుగు ప్రాజెక్టుల స్థాపన

న్యూఢిల్లీ, నవంబరు 3 : ఐక్యరాజ్యసమితి ఆహార వ్యవసాయ సంస్థ, భారతదేశంలో నాలుగు ప్రాజెక్టులకు 2,12,000 డాలర్లు (15.9 లక్షల రూపాయలు) ఆర్థిక సహాయం సమకూర్చనున్నది. దీనికి సంబంధించిన ఒప్పందంపై నేడిక్కడ సంతకాలు జరిగాయి.

ఆహార వ్యవసాయ సంస్థ సాంకేతిక సలహాలు కూడా అంద జేస్తుంది. రైతుల శిక్షణ, విస్తరణ సర్వీసు స్థాపన, గుడ్లు పొదిగే కేంద్రాల స్థాపన, ఉదయపూర్‌లో గ్రామీణ యువజన క్లబ్‌ల అభివృద్ధి, పంజాబ్‌లోని రాఖాలో యువ రైతుల శిక్షణా కేంద్ర స్థాపనకు ఆర్థిక సహాయం అంద జేస్తుంది.

రైతుల శిక్షణ, విస్తరణ సర్వీసు పథకం మూడు సంవత్సరాల కాలపరిమితి కలది. వ్యవసాయక సర్వీసు, సాంకేతిక విజ్ఞానం రైతులకు అందజేయడం, శిక్షణ పొందిన శాస్త్రవేత్తలు, సాంకేతికజ్ఞులద్వారా విజ్ఞానం అంద జేయడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.

వ్యవసాయానికి సంబంధించిన స్థానిక సమస్యలు, యిబ్బందులు ఈ ప్రాజెక్టు క్రింద చర్చించబడతాయి. రైతుల క్షేత్రాలలో ప్రత్యేక సమస్యలను పరిశీలించి అక్కడికక్కడ సాంకేతిక సలహాలు యివ్వబడతాయి. ఈ ప్రాజెక్టు గుజరాత్‌లోని కైరాలో నెలకొల్పబడుతుంది. ఈ పథకం విజయవంతమైతే, నిపుణులతో సంచార బృందాలు ఏర్పాటు చేసి దానిని విస్తరింప జేయవచ్చు.

గుడ్లు పొదగడానికి సంబంధించిన ప్రాజెక్టు క్రింద, 50 వేల గుడ్లు చొప్పున పొదగడానికి అవకాశాలు పెంచుగా ఏర్పడతాయి. దీని కాలపరిమితి రెండు సంవత్సరాలు. బెంగుళూరు, బొంబాయిలోని కేంద్ర ప్రభుత్వ కోళి కేంద్రాలలోను, చండీఘర్‌లోని కేంద్రంలోను, పశ్చిమ బెంగాల్, ఢిల్లీలలో ఎన్నిక చేసే స్థలాలలోను యివి నెలకొల్పబడతాయి.

భారత్ చేపట్టిన క్షుద్బాధ నివారణ ఉద్యమంలో భాగంగా, మూడేళ్ల కాలంలో యువజన క్లబ్బులు నెలకొల్పబడతాయి.

ఉదయపూర్ విశ్వవిద్యాలయం వాటిని నిర్వహిస్తుంది.

—:o:—

10 వ తరగతి పరీక్షలు

ఈ నెల 9 నుంచి

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, నవంబరు 3: రాష్ట్రంలో ఎస్.ఎస్.సి. పదవ తరగతి అక్టోబర్ పరీక్షలు ఈ నెల 9 వ తేదీ నుంచి జరుగుతాయి.

ఈ పరీక్షల కార్యక్రమం వివరాలు, అభ్యర్థుల ప్రవేశపత్రాలు హాలు టిక్కెట్లు వివిధ కేంద్రాలకు హైదరాబాదు నుంచి పంపించటం రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అదనపు సంయుక్త కార్యదర్శి తెలియజేశారు. ఇది ఆయా పరీక్షా కేంద్రాలకు నేడో—రేపో చేరవచ్చునని కూడా ఆయన తెల్పారు.

పేపరికార్డును 'గర్భస్థ శిశువు'గా మభ్యపెట్టిన స్త్రీ

జకార్తా, నవంబరు 3: ఇండోనీసియాలో ఒక యువతి మాట్లాడే గర్భస్థ శిశువును కలిగి వున్నదని ఇటీవల విశేషంగా ప్రచారం జరిగింది. కాని ఆ యువతి అసలు గర్భం దాల్చిలేదన్న విషయం ఇప్పుడు వెల్లడైంది.

ఇంతకూ అసలు విషయం ఏమిటి? ఆ యువతి వద్ద పసిపాప ఏడుపు స్వరములు, కోరస్‌లోని కొన్ని వాక్యాలు ధ్వనులు రికార్డు చేయబడిన చిన్న టేపు రికార్డర్ వున్నదట. ఈ టేపు రికార్డును ఆ యువతి ఉదరానికి కట్టుకున్నదట. దీనిని మీటనొక్కినపుడు పసిపాప ఏడుపులు, కొరస్‌లో వాక్యాలు వినబడు తున్నవట. ఈ విషయాన్ని అంటార వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

ఇంతకాలం ప్రజలను మభ్య పరచిన ఈ యువతి పేరు శ్రీమతి బుజుట్ జహరసోనా. ఈమె వయస్సు 23 సంవత్సరాలు.

దక్షిణబోర్నియో రాజధాని బంజార్ మాసిన్‌క సమీపంలో గల గాంబట్ అనే గ్రామంలో పోలీసులు ఈమెను ఇటీవల అరెస్టు చేశారు. ఈమె టేపరికార్డర్‌ను అనేక తువాళ్ళకు అడుగున పెట్టుకుని, వాటిపై దుస్తులు వేసుకునేదట. ఉదరానికి తువాళ్ళుకట్టుకున్నందున ఆమె గర్భిణీ స్త్రీవలె కనిపించేది.

ఈమె భర్త జరీపుర్దీన్ జకార్తాలో నేడు పేజ్ స్ట్రీట్ ముందు పోజరు కావలసి వున్నది.

కాని యితడు అక్టోబరు 27వ తేదీ నుంచి కనిపించడం లేదు. ఇతడిని అరెస్టు చేయడానికి వారెంటు జారీ అయినది.

అమెరికాలో పోలింగ్

న్యూయార్క్, నవంబరు 3 : అమెరికాలో ఎన్నికల ప్రచారం నిన్నటితో ముగిసింది.

ప్రజలను వంచించినట్లు రిపబ్లికన్ పార్టీవారు, డెమొక్రాటిక్ పార్టీవారు పరస్పరం విమర్శించుకుంటూ ఎన్నికలలో ప్రచారం చేసుకున్నారు.

అమెరికా సెనెట్‌లోని మొత్తం 100 సీట్లలోను 35 స్థానాలకు, ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలకు, 35 రాష్ట్ర గవర్నర్ పదవులకు నేడే ఎన్నికలుజరుగుతాయి

అన్ని రకాల ధాన్యం మద్దతుధరల పెంపు

రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తికి కేంద్రం సమ్మతి: రెండురోజుల్లో అధికార ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ నవంబరు 3:

రాష్ట్రంలో ఆహారసంస్థ కొనుగోలు చేసే అన్ని రకాల కొత్త ధాన్యం మద్దతు ధరను పెంచినట్టు నేడిక్కడ అధికారయుతంగా తెలియచేశారు.

ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఒకటి, రెండు రోజులలో కొత్త ధరలు వెల్లడిస్తూ ప్రకటన జారీ చేయబడగలదని తెలుస్తున్నది.

సవరించిన మద్దతు ధరల ప్రకారం సుతకరకం సాలిరకం ధాన్యాలధర క్వింటాల్‌కు 5 రూపాయలు పెంచారు. అత్యంత మేలి రకానికి క్వింటాల్‌కు రూపాయి చొప్పున పెంచారు.

వివిధ రకాల ధాన్యానికి కేంద్రప్రభుత్వం అంగీకరించిన సవరించిన ధరలు ఈ క్రింది విధంగా వున్నవి.

అత్యంత మేలిరకం మేలిపి సన్నాలు క్వింటాల్ 71 రూపాయలు ప్రస్తుత ధర 70 రూపాయలు మేలిరకం సన్నాలు క్వింటాల్ 60 రూపాయలు. ప్రస్తుత ధర 55 రూపాయలు అక్కులు, ఐ. ఆర్. 8 క్వింటాల్ 51 రూపాయలు. ప్రస్తుత ధర 47 రూపాయలు ముతక ధాన్యాలు— క్వింటాల్ 49 రూపాయలు ప్రస్తుత ధర 46 రూపాయలు.

అన్ని రకాలకు బట్వాడా బోనస్ క్వింటాలుకు మూడు రూపాయలు చెల్లించడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించినట్లు కూడా తెలుస్తున్నది. ఐ.ఆర్. 8 వంటి కొన్ని ఎక్కువ దిగుబడి ఇచ్చే రకాలకు ప్రస్తుతం క్వింటాల్ 8 రూపాయలు బోనస్ ఇస్తున్నారు.

కొత్త పంట సమయం సమీపిస్తున్నందున రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోను కొనుగోలు కేంద్రాలను నెలకొల్పే కార్యక్రమంలో ఆహార సంస్థ నిమగ్నమయివున్నది. కొన్ని చోట్ల కొత్త ధాన్యం కొనుగోలు కూడా ప్రారంభమైనది. ఆహారసంస్థ మొత్తం 110 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగలదనీ భావించబడుతున్నది. వీటిలో కొన్ని అప్పుడే తెరవడం జరిగింది. ఈ ఏడాది పంట అధికంగా వున్నందున ధాన్యం తక్కువ ధరకు అమ్ముడుపోయే అవకాశంవల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంఆందోళనవ్యక్తంచేసింది ఈ పరిస్థితి కారణంగా వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆహార సంస్థను కేంద్ర ప్రభుత్వం కోరింది

కృష్ణాజిల్లాలో 12 గుంటూరుజిల్లాలో 17, పశ్చిమ గోదావరిజిల్లాలో 11 తూర్పు గోదావరిజిల్లాలో 10 విశాఖపట్నం, శ్రీకాకుళం, నిజామాబాద్ జిల్లాలలో ఆరేసి చొప్పున కొనుగోలు కేంద్రాలు నెలకొల్పుతారు.

—:o:—

ముఖ్యమంత్రి

హైదరాబాద్, నవంబరు 3 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇచార నిమిత్తం ఢిల్లీలో భువనేశ్వర్ వెళ్ళారు. భువనేశ్వర్‌లో జరుగనున్న బహిరంగ విద్యుత్ ప్రాజెక్టు కంట్రోల్ బోర్డు సమావేశంలో పాల్గొని అక్కడ నుండి 5వ ఢిల్లీలో జరిగే జాతీయ సమైక్యత ఉపసంఘం సమావేశంలో పాల్గొనటానికి ఢిల్లీ వెడతారు.

పంచాయతీ ఆరుగురికి మంత్రి పదవులు

రాజకీయ వర్గాల అంచనా : కొండజాతి వారికికూడ ప్రాతినిధ్యం లభించే అవకాశం

ఆంధ్రపత్రిక ప్రతినిధి హైదరాబాద్, నవంబరు 3.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ నవంబరు మూడవ వారంలో సంభవమని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది అప్పటికి సిద్ధిపేట ఉపఎన్నికకు పోలింగు ప్రకటించబడుతుంది ప్రస్తుతం ప్రభుత్వపక్షం, ప్రతిపక్షాలు తమ బలాబలాలను అక్కడి తేల్చుకోనడానికి సర్వశక్తులను వినియోగిస్తున్నవి

ఇప్పుడు రాష్ట్ర మంత్రివర్గంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో సహా 17 మంది మంత్రివర్గంలోనూ మంత్రులు, 11 మంది సహాయ మంత్రులు ఉన్నారు. మంత్రివర్గం విస్తరించబడ ఎడాదిపైన కావస్తూ మాసాలవుతోంది ఆ విస్తరణలో ఇదాలు డజను మంది మంత్రుల సంఖ్య పెరిగింది అప్పుడు మంత్రివర్గం సంతృప్తిపడి పోయిందనే ఎమ్మెల్యేలు కూడా వచ్చాయి అయితే అప్పట్ల ఎమ్మెల్యేలలో శాసన సభ కాంగ్రెస్ పక్షంలోని వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం ఇవ్వడానికి అంతకుముందే ముఖ్యమంత్రికి వేరుమార్గం లేకపోయిందని అన్నారు. అయితే అప్పటికే ఇంకా అన్నివర్గాలు తృప్తిపడలేదు. ఉన్న మంత్రివర్గాన్ని కొంతవరకైనా కదిలించి మంత్రివర్గాన్ని ఇప్పుడు విస్తరిస్తే ఇప్పటికే పెద్దదిగావున్నదంటున్న మంత్రివర్గం సురంత అలవిగానిదికాదా అని ఆలోచన శక్తిపోలేదు. ఇప్పుడున్న మంత్రులందరి నిర్వహణ దక్షత ముఖ్యమంత్రికి తృప్తి కలిగించదని చెప్పడానికి లేదు. గట్టిగా తలచుకుంటే కొందరిని తగ్గించడం ముఖ్యమంత్రికి పెద్ద కష్టంకాకపోవచ్చు. ఇదివరకు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం సుంత తప్పుకున్నవారు కొందరు తమకుగా తాము వెళ్ళిపోయారు. ఒకరిద్దరిని ముఖ్యమంత్రి తగ్గించడం జరిగింది. విధిలేక పోతే తప్ప ఉన్నవారిని తప్పించటం ముఖ్యమంత్రి స్వభావంగా కనిపించదు.

శాసన సభ సమావేశం వచ్చినప్పుడల్లా కొన్నాళ్ళుగా విస్తరణమాటలు వినిపిస్తూ వచ్చాయి. ఈ సారి మాటలు యీ సమావేశం వేళకు విస్తరణ ఇప్పట్లో సూచనలు బట్టి జరిగే అవకాశాలు హెచ్చుగా వినిపిస్తున్నాయి. ఉన్నవారిని తగ్గించి తగ్గించి పోయినా, కొత్తగా వచ్చే మంత్రుల సంఖ్య కనీసం అరడజను ఉండవచ్చునని రాజకీయ వర్గాల అంచనా. ఆ సంఖ్య అంతకు మించినా కూడా దేశంలోని చాలా రాష్ట్రాలలో పోల్చిచూస్తే ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గసంఖ్య తక్కువగాఉంటుందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘాల అధ్యక్షులు శ్రీ జువ్వాదిచొక్కారావు వరిగా పురమవచ్చునుకొంటున్నారు. (పిండిత పారిమంత్రి పదవి విస్తరించినప్పుడు శ్రీ చొక్కారావును మంత్రివర్గంలో చేరమని ముఖ్యమంత్రి అభ్యర్థించగా, శ్రీ చొక్కారావు స్వీకరించేందుకు తెక్కెడెనుతూ కూర్చున్నారు. ఉద్యోగుల సమస్య, రిగులు నిధుల సమస్య, ఇతర సమస్యల తీరాక, ప్రశాంత వాతావరణం ఏర్పడ్డాక చూద్దామని మిన్నకున్నారు. మిగులు నిధుల సమస్యపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం దానిని మించి గట్టిదాటు చేసింది. ఉద్యోగుల సమస్యకూడా అదుపు సంఘాలు తమ కృషిని చాలావరకు పూర్తి చేసినవి. శ్రీ చొక్కారావు తమకు ఏమి కావాలి యిస్తారో చూసి మంత్రివర్గంలో చేరాలని [illegible] తమ నిర్ణయాన్ని ఏర్పాటుకు ఏ మాత్రం అస్కారం లేకపోవచ్చు.

ఇప్పుడు మంత్రివర్గంలో ఒక ముస్లిం ఉన్నారు. వారు తెలంగాణా ప్రాంతంవారు. ఆంధ్రప్రాంతంలో ముస్లిం జనాభా తెలంగాణా

మిగతా 4 వ పేజీలో

బ్రహ్మానందరెడ్డి, ఇందిరాగాంధి పట్ల ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి

పశ్చిమగోదావరి కృష్ణా జిల్లాలో పర్యటన అనుభవంపై సంజీవరెడ్డి ప్రకటన

విజయవాడ, నవంబరు 3

రాష్ట్రంలో బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వం, కేంద్రంలో శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వం పట్ల రాష్ట్ర ప్రజలలో తీవ్ర అసంతృప్తి ప్రకటితమౌతోందని శ్రీ నీలం సంజీవ రెడ్డి నేడిచ్చట ప్రకటించారు.

ప్రజలలో నిరాశ, నిస్పృహ, తాండవిస్తున్నవనీ యీ అసంతృప్తి [illegible] ప్రభుత్వాలకి వ్యతిరేకంగా [illegible] గల వ్యక్తికోసం ప్రజలు ఎదురు చూస్తున్నట్లుగా కనిపించిందని కూడా పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల పర్యటన అనంతరం శ్రీ నీలం సంజీవరెడ్డి యిక్కడ విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

ఈ పథ్యపాయం పిలిచేంబర్‌లో పత్రిక ప్రతినిధులు గోష్ఠి జరిగింది.

30 సంవత్సరాలుగా యీ జిల్లాలో అనేక అధికార పదవులలో తాము పర్యటన చేశానని కాని అప్పుడు ప్రజలు [illegible] సమస్యలతో [illegible] యిప్పుడు ప్రదర్శిస్తున్న [illegible] ఇప్పుడు [illegible] చేశారు.

శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య ప్రసంగిస్తూ ఎంతో రాజకీయ చరిత్ర, పట్టుపై త్యాగపురుషులు జీవితాలు ప్రజాసేవ చేసిన శ్రీ సంజీవరెడ్డివంటి మహా నాయకుడుంగిలోకి రావటంలో ఆ వ్యక్తిత్వంపట్ల ప్రజలకున్న ఆదరాభిమానం ఒక్కసారిగా పెల్లుబికినట్లుగా ప్రజల ఉత్సాహం ప్రదర్శించబడిందన్నారు.

ముఖ్యంగా ఎక్కడపట్టినా యువకులు యీ సమావేశానికి ఎక్కువ సంఖ్యలో హాజరవుతున్నారన్నారు.

శ్రీ సంజీవరెడ్డి అప్పటాల్లా రోటరీ, లయన్స్, జూనియర్ ఛేంబర్, చేంబర్ ఆఫ్ కామర్స్, బార్ అసోసియేషన్ సమావేశాలలో మేధావులను కలుసుకోవటం సంభవించిందనీ వారు ప్రస్తుత రాజకీయాలపట్ల చాలా ఆసక్తిని కాక ఆందోళనను వ్యక్తపరచటంకూడా ఎక్కువగా వ్యక్తం చేస్తున్నారన్నారు.

తమ ఆందోళనకు రూపకల్పన చేయుటకు గాదుదులేక వారు బాధపడు తున్నారని శ్రీ సంజీవరెడ్డి నాయకత్వం వహించటంలో వారికి తగినతమైన సంతోషం సంతృప్తి కలిగిందన్నారు.

డా. టి. వి. ఎస్. చలపతిరావు ప్రసంగిస్తూ గుంటూరులో రాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీలు ప్రధాన ప్రతిపక్షంగా తయారవుతాయని కాని ఇప్పుడు అధికార కాంగ్రెసు, ప్రతిపక్ష పాత్ర నిర్వహించటంలో కమ్యూనిస్టుల ప్రాధాన్యతతగ్గిపోయిందన్నారు.

శ్రీ సంజీవరెడ్డి తోడ్పాటు కల్గించుకుని మతవాద కమ్యూనిస్టు ప్రభుత్వంతో చేతులు కలపటంతో వారి పార్టీలలో తీవ్రమైన అసంతృప్తి బయలు దేరిందన్నారు.

శ్రీ పెండేకంటి స్వాగతం కలుగ చేసుకుని మతవాద కమ్యూనిస్టు పక్షాలైన్లను సమర్థిస్తున్నారని రష్యా, చైనా రాజకీయాలు మతవాద కమ్యూనిస్టు, వక్రలైన్ల సంబంధాలు ఆధారపడి వుంటాయన్నారు. బెంగాలులో వక్రలైన్లు దెబ్బతీసిందంతా మార్క్సిస్టులనే అని అయన తెలియ చేశారు. మార్క్సిస్టులు యిప్పుడు రష్యాకు గాని చైనాకు గాని అంకితం కాక పోవటం కమ్యూనిస్టు ఉద్యమంలో ఏకాభి [illegible]

అగ్నిపరీక్ష

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

ఆపరేషన్ సర్కిల్, విజయవాడ.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్, విజయవాడ సమీపము గుణదల వద్దగల సెంట్రల్ స్టోర్సు వందు అతికగల ఈ క్రింది తెలియు వర్ణిన సామగ్రిని "ఉన్నది ఉన్నట్లే వున్నచోటనే" వద్దతిలో కొనుగోలు చేయుటకు సీలువేసిన టెండర్లను 27—11—70 సా: 5 గంటల వరకు స్వీకరింతి 28—11—70 ఉ: 11 గంటలకు పోజరైన టెండరర్లు లేదా వారి అనుమతి పొందిన ప్రతినిధుల సమక్షములో ఈ క్రింది వంతకపు దారునికే తెరువబడును. టెండర్లు త్రిప్లికేటులో (మూడు ప్రతులు) వుండవలెను. టెండర్లు వుంచిన కవరు పై భాగమున "(ఎ) స్పెసిఫికేషన్ నెం 242 /స్క్రాప్/3 అప్ 70 ప్రకారము టెండరు (బి) ధరావతు డబ్బు డిమాండు డ్రాఫ్టు నెం.....ద్వారా చెల్లించడమైనది. (సి) టెండరు విబంధనలు అమోదించడమైనది. (డి) చెల్లించిన ధరావత్తు డబ్బు టెండరు విలువలో 1/4 శాతము వున్నదని ధృవపరుచున్నాను" అని స్పష్టంగా వ్రాయవలెను.

వ.నెం.	సామగ్రి వివరములు	సుమారు పరిమాణం.
1.	కోల్ హాండ్లింగ్ ప్లాంటు నుండి తొలగించిన పాత కాపర్ కండక్టర్	16 మె. టన్నులు.
2.	కాలిపోయిన కాపర్ స్క్రాప్	813 కిలోలు.
3.	ఎం. ఎస్. స్క్రాప్	25. మె. టన్నులు.
4.	కాల్ పిల్ స్క్రాప్	15 మె. టన్నులు.

టెండరు దారులు చేయుటకు అవసరమైన టెండరు స్పెసిఫికేషన్లతో కూడిన టెండరు పెడ్యూళ్ళు వాటి ఖరీదుకు ఒక్కొక్క స్పెసిఫికేషనుకు రు5.15లను రొకముగా లేక మనియార్డరు ద్వారా లేదా క్రాస్ చేసిన డిమాండు డ్రాఫ్టు ద్వారా "అకవుంట్సు ఆఫీసర్, ఏ.పి. ఎస్. ఇ. బోర్డు విజయవాడ" వారికి డిమాండు డ్రాఫ్టును విజయవాడ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా లేదా మరియొక పెడ్యూలు బ్యాంక్ మీద డ్రాచేసి చెల్లించి, టెండరు పెడ్యూళ్ళను ఈ క్రింది వంతకపు దారుని ఆఫీసునుండి పొంద వచ్చును. ఇతర విధములుగా చెల్లించే టట్లయితే అమోదించరు. టెండరు పెడ్యూళ్ళ ఖరీదుకు చెల్లించిన డబ్బును ఎట్టి పరిస్థితులలో తిరిగి యివ్వరు. టెండరు స్పెసిఫికేషన్లు 7—11—70 నుండి 26—11—70 వరకు మాత్రమే అభ్యర్థన మీద పొందవచ్చును. అటు తర్వాత టెండరు పెడ్యూళ్ళు యివ్వబడవు. టెండరర్లు టెండరు స్పెసిఫికేషన్లను పొందుటలో పోస్టలు ఆలస్యములు మరో ఎట్టి జాప్యమునకు యీ ఆఫీసు బాధ్యత వహించదు. స్పెసిఫికేషన్లు యితరులకు మార్చ రాదు. టెండరు స్పెసిఫికేషన్లు కొన్నవారు మాత్రమే కొటేషన్ వంపవలెను.

అక్కడగల టెండరర్లు సామగ్రిని అప్పి పని లోజలలోనూ గుణదల సెంట్రల్ స్టోర్సు (విజయవాడ సమీపము, ఆంధ్రప్రదేశ్) వద్ద ఆఫీసు పని వేళలో అసిస్టెంట్ ఇంజనీర్, సెంట్రల్ స్టోర్సు, గుణదలవారి అనుమతితో తనిఖి చేసుకొన వచ్చును.

పైన పేర్కొన్న విధంగా వాలుగు షరతులను టెండరు కవర్లపై స్పష్టంగా వ్రాయకున్నచో సరకు టెండర్లను విప్పకుండా త్రిప్పి పంపివేయుదురు.

ఏ టెండరునుకాని లేక అప్పంటికాని కారణము చెప్పకుండా నిరాకరించు హక్కు ఈ క్రింది వంతకపు దారునికే రిజర్వు చేసుకొనబడినది.

టెలిఫోన్ 6961, 6962 6963—విజయవాడ
తంతి: OPERATION VIJAYAWADA
కోడ్: SEEBVJ

(సం.) ఎస్. మార్కండేయ సింగ్
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్, విజయవాడ.

గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్, లి॥

వేలం నోటీసు

పై కార్పొరేషన్‌వారి తాలూకు లారీలు ఎ. పి. ఎ. 2774, 2878 మరియు 2879, మరియు తీపు ఎ. పి. ఎ. 2745 తేది 21—11—70 ఉదయం 11గం॥లకు పై కార్పొరేషను కార్యాలయం ఆవరణలో వేలం వేయబడును.

ఈ పైన ఉదహరించిన మోటారు వాహనములు కార్పొరేషన్ కార్యాలయము ఆవరణలో యుటప్పవి. వేలం పాటలో పాల్గొన దలచిన వారు సదరు లారీలను, జీపును ముందుగా చూచుకొనవచ్చును.

వేలం షరతులు, యితర వివరములు మేనేజింగ్ డైరెక్టరు, గిరిజన్ కోఆపరేటివ్ కార్పొరేషన్, లి॥ విశాఖపట్నం—3, వారి ఆఫీసునుండి పొందవచ్చును.

పి.నెం:2405
తంతి:గిరిజన్

(సం) వి. చంద్రదమాళి,
మేనేజింగ్ డైరెక్టరు,
గిరిజన్ కోఆపరేటివ్ కార్పొరేషన్,
విశాఖపట్నం—3.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము
టెండరునోటీసు—తేదీలపొడిగింపు

Proceedings No. OLS-1/F/80-1255/70 Dt. 26—10—70

ప్రసీడింగ్స్ నెం: CLS—1 / F / 80—1112/70 తేది 6—10—70 లో పెన్‌స్టాక్ గ్రేడింగు మరియు ఎక్కవేషన్ ఆఫ్ పెన్‌స్టాక్ టన్నల్స్ అండ్ ప్రెషర్ షాఫ్ట్స్ పనులకై జారీ చేసిన టెండరు నోటీసునకు సంబంధించి ఈ క్రింది సవరణలు చేయడమైనది.

1. టెండరు సెట్లు జారీచేయబడు ప్రారంభ తేదీ: 16—11—70.
2. టెండర్లు స్వీకరించు ఆఖరు తేది : 2—12—1970 సా. 3 గంటల వరకు.

పై తెలిపిన టెండరు నోటీసులోని మిగిలిన షరతులలో ఎట్టి మార్పు లేదు.

చీఫ్ ఇంజనీర్ (సివిల్)
ఎ. పి. స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు,
విద్యుత్ సౌధ, హైదరాబాద్—4.

రాజకీయాలకు అతీతంగా పురపాలక సంఘాలు

గుడివాడ సభలో సంజీవరెడ్డి హితవు

స్వకీయ విలేఖరి

గుడివాడ, నవంబరు 3 : పురపాలక సంఘాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని సంస్థాకాంగ్రెసు నాయకుడు శ్రీ నీలం సంజీవ రెడ్డి నిన్న గుడివాడ పురపాలక సంఘంవారు, వేసిన పౌరసన్మానంలో హితవు పలికారు. పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ మోటూరి వెంకటేశ్వరరావు శ్రీ సంజీవరెడ్డికి సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ నేను ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పురపాలక సంఘాలను రాజకీయాలకు అతీతంగా ఉంచాలని కొన్ని కొన్ని సందర్భాలలో రాజకీయాలచే కొన్ని ఇబ్బందులకు లోను అవుతారని అన్నారు. పార్టీలకు అతీతంగా ఉండడానికి నా స్పీకరు పదవి అనుభవం ద్వారా తెలుసుకున్నాను. నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో పార్టీలకు అతీతంగా ఉండగలనా అన్న అనుమానం నాకు వచ్చింది. దాన్ని నా స్పీకరు పదవి ద్వారా న్యాయం చేకూర్చాను. పురపాలక సంఘాలను పార్టీలకు అతీతంగా ఉండేటట్లుగా చూడటం ప్రభుత్వ సహకారం అవసరం. ఏ పార్టీ మున్సిపాలిటీఅయినా ప్రభుత్వం సమదృష్టితో చూడాలన్నారు.

శ్రీ కాకాని వరసింహారావు శ్రీ సంజీవరెడ్డికి పద్యములతో స్వాగతం పలికారు. కవున్సిలర్ శ్రీ బోయిన ఆయ్యప్ప వందన సమర్పణ గావించారు.

ఎన్నికలు వస్తాయా?

శ్రీ సంజీవరెడ్డి సందేహం

బందరు, నవంబర్ 3: ఎన్నికలు వస్తాయా అన్నది తన అనుమానమని సంస్థా కాంగ్రెస్ నాయకులు శ్రీ నీలం సంజీవరెడ్డి మొన్న ఇక్కడ బహిరంగసభలో చెప్పారు.

ప్రజలకు ఉపయోగించే పని ఏదైనా డిపార్టుమెంటుద్వారా వివారణ జరపటం కంటే వెంటనే ప్రారంభించటం శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు నాకు నేర్పిన విద్య.

ప్రజలకు సంబంధించిన పనులు ఎవరు హయాంలో ఎన్ని జరిగాయో చరిత్ర కారు లైన వ్రాస్తారు.

వెంకటేశ్వర సారుకూణం, శ్రీరామచంద్ర కల్లు దుకాణాలు వెలుస్తున్నాయి. పీడిత ప్రజల కుటుంబాలు వీటివల్ల ఏరా బాధ పడుతున్నాయో ఆలోచించేవారు లేరు.

అధిక సంఖ్యాక ఎం. ఎల్. ఏలు ప్రాపిబిషన్ వద్దన్నారు గనుక ఏదో చేశారు సరే!

రాష్ట్రప్రభుత్వం రేపు దొంగలకు లైసెన్సు యిస్తామంటారు— దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుందనటం ఎలా ప్రజాస్వామ్యం అవుతుంది.

గాంధి, నెహ్రూలు పోయారు. ఈనాడు ఇందిర, బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వాలే సర్వాధికారులుగా వున్నారు కేంద్ర, రాష్ట్రాలలో.

బజారులో అమకువే విషయాలు నేను చెప్పడం లేదు. అసెంబ్లీ రిపోర్టులు, హైకోర్టు జడ్జిమెంటులోనే, వక్షపాతాలో ప్రమోషన్లు యిచ్చారని వ్రాసినా, అక్రమంగా ప్రవర్తించారని వ్రాసినా అడిగేవారు లేరు.

ఏ మాత్రం అభిమానం వున్నా హైకోర్టు తీర్పును గురించి ఎందుకు చర్య తీసుకోరు? అది తప్పయితే సుప్రీంకోర్టు న్యాయమూర్తి ద్వారా ఎందుకు విచారణ పెట్టరు.?

ఎరువుల కుంబకోణంలో 3 కోట్లరు. పోయిందన్నా, ప్రత్యేక విచారణ లేకుండా తామన్నదే వేదవాక్కు అనుకోవటం బాధ్యమవుతుందా?

ఎలక్షన్లు వస్తాయా?అన్నది నా అనుమానం దేశాన్ని కుదుకు వచ్చిన స్వరాజ్యాన్ని రక్షించుకోవలసిన అవసరం ప్రజలందరిపై వుంది.

ఆక్రమాన్ని ఎదుర్కొనటానికి ధైర్యంగా 30 వుంది అయినా పట్టణం నుండి ముందు రావారి. నీరంతా మన అందరి పనిగా భావించి సహేయ సహకారాలు స్థానిక పార్టీకి అందజేయాలని డా: సంజీవరెడ్డి ఉపన్యాసం ముగించారు.

హోమియోపతి

తెలుగు, ఇంగ్లీషు, ఆరబిక్, కన్నడములలో హోమియోపతి యందు సమర్థవంతమైన పిస్టల్ ట్రీట్‌మెంట్ చక్కగా వివరముగా యివ్వబడును. ఇండియాలో ఇత్తమమైనది. పిన్ పెట్టికు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
6, స్ప్రింగర్ వీధి, మద్రాసు—1.

నిర్యాణము

నా దత్తత తండ్రిగారైన ముత్తారెడ్డి బాబిరెడ్డయ్యగారి జ్యేష్ఠ భార్య తులసమ్మ గారు 28—10—70 వ తేదీ బుధవారం రోజున స్వర్గస్థురాలైనదని తెలుపుటకు విచారింపదమ్మారు. పెద్దకర్మ 7—11—70 తేది శనివారం రోజున పందలపాక గ్రామంలో గా స్వగృహమున జరుపబడును. గావున బంధు మిత్రులందరికి ఇందు మూలముగ తెలియపర్చడమైనది. అట్లు,

ముత్తారెడ్డి వీరవెంకటజానకీరామయ్య,
పందలపాక, తేది : 2—11—70

మద్రాసుఎకౌంటెంట్ జనరల్ పెరావో

ఉద్యోగుల చర్య

మద్రాసు, నవంబరు 3 : స్థానిక అకవుంటెంటు జనరల్ కార్యాలయంలోని రెండు వందల మందికి పైగా ఉద్యోగులు నేడు అకవుంటెంటుజనరల్ శ్రీ వి.మద్రబహ్మణ్యంను ఆరగంటకు పైగా ఘెరావ్ చేశారు.

డిపార్టుమెంటల్ పరీక్షలో ఉద్యోగులను ఉత్తీర్ణులు చేసే శాతంను పెంచాలని ఉద్యోగులు కోరుతున్నట్లు పోలీసు వర్గాల ద్వారా తెలుస్తున్నది. వీరు అకవుంటెంటు జనరల్ గదిలోకి ప్రవేశించి వినాదాలు చేస్తూ ఆయనను ఘెరావ్ చేశారు. అనేకమంది గదిముందు వారండాలో అడ్డంగా నిల్చుని వినాదాలు చేస్తూ యితర అధికారులను లోపలికి పోనివ్వలేదు. పోలీసుబలగంవచ్చాక ఉద్యోగులు వెళ్లిపోయారు.

బుద్ధిపూర్వకంగా నిర్బంధించారన్న నేరంపై ఒక కేసు నమోదు చేయబడినట్లు పోలీసు డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

టిటోతో మెనక్షా చర్చ

బెల్‌గ్రేడ్, నవంబరు 3: భారత సైనిక ప్రధానాధికారి జనరల్ మెనక్షా నేడు యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటోతో చర్చలు జరిపారు.

యుగోస్లావియా సైన్యాధిపతి జనరల్ బుబంజా ఆహ్వానంపై భారత సైనిక ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించి జనరల్ మెనక్షా వారం క్రితం యిక్కడకు వచ్చారు.

యు.పి. సంయుక్త సోషలిస్టు పార్టీ చీలిపోయే ప్రమాదం

మంత్రులుగా పార్టీ అభ్యర్థుల ఎన్నికపైరగడ

లక్నో, నవంబర్ 3: సంయుక్త విధాయక్ దల్ ప్రభుత్వంలో పార్టీ ప్రతినిధులుమపార్టీ నాయకత్వం ఎన్నిక చేసిన దరిమిలా ఉత్తర ప్రదేశ్ సంయుక్త సోషలిస్టు పార్టీ చీలిక ప్రమాదానికి గురి అయింది.

నాయకత్వం నిర్ణయానికి నిరసనగా ఎస్. ఎస్. పి. శాసన సభ్యుడు శ్రీ ఛార్‌లాల్ కపిలియా విప్పు పార్లమెంటరీ బోర్డు సభ్యత్వానికి రాజీనామా చేశారు. మొన్నటి పార్టీ శాసన సభా సమావేశం ఉపనాయకుని పదవికి శ్రీ శంభునాథ్ చౌదరి ఇదే సమస్య పై రాజీనామా ఇచ్చారు.

రాష్ట్ర మంత్రివర్గంలో చేరే పార్టీ ప్రతినిధుల ఎన్నిక పట్ల నిరసన తెలుపుతూ మరో ముగ్గురు ఎస్. ఎస్. పి. సభ్యులు కేంద్ర రాష్ట్ర నాయకులకు నిన్న తంతి ఇచ్చారు. పార్టీ మంత్రుల నామాన స్వీకారానికి ముందు శాసనసభా సమావేశం జరపాలని వారు కోరారు.

తనకు పది మంది సభ్యుల మద్దతు గలదని చెబుతూ ఎస్. ఎస్. పి. ఎం. ఎల్. ఏ. శ్రీ మంజూర్‌అహ్మద్ ఒక ప్రకటన చేస్తూ పార్టీ నిబంధనల ప్రకారం శ్రీ ప్రభునారాయన్ సింగ్‌ను మంత్రి గా నియమించరాదని అయితే శ్రీ రాజనారాయన్ స్పర్థిలో శ్రీ సింగ్‌ను ఎన్నిక చేశారని అన్నారు.

మరో 20మంది ఎం. ఎల్. ఏల మద్దతు కొందరు బి. కె. డి. వారితో సహా తనకు లభించగలదని వారిలో కలిసి తాను శాసన సభలో చేరుగా కూర్చోగలనని ఆయన అన్నారు.

చరణ్‌సింగ్ స్పష్టీకరణ

లక్నో, నవంబరు 3: ఉత్తరప్రదేశ్‌లోని సంయుక్త విధాయక్ దల్ ప్రభుత్వంలో తాము చేరబోతున్నట్లు వెలువడిన వార్తలను భారతీయ క్రాంతిదల్ అధ్యక్షుడు శ్రీ చరణ్ సింగ్ నిన్న ఖండించారు.

వైట్‌హౌస్ విందుకు గైరుహాజరు

విచారం వ్యక్తంచేస్తూ నిక్సన్‌కు ఇందిరాగాంధి లేఖ

న్యూయార్క్, నవంబర్ 3: మొన్న అక్టోబర్ 24వ తేదీన వైట్‌హౌస్‌లో జరిగిన విందుకు తాము హాజరు కాలేకపోయినందుకు విచారం వ్యక్తం చేస్తూ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షుడు నిక్సన్‌కు స్వయంగా ఒక ఉత్తరం వ్రాశారు.

అక్టోబరు 24 న న్యూయార్క్ నుండి బయల్దేరే ముందు శ్రీమతి ఇందిరాగాంధి వ్రాసిన ఈ ఉత్తరాన్ని గత వారంలో వైట్ హౌస్‌కు అందజేశారు.

ఫెర్నాండెజ్ విడుదల

బొంబాయి, నవంబరు 3: భారత నౌకా వాణిజ్య సంస్థ భవనాన్ని ఆక్రమించుకొన్న కారణంగా గత 14 రోజులుగా జైలులో వున్న ఎస్. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెస్‌ను మరో 22 మంది పార్టీ కార్యకర్తలను నిన్న విడుదల చేశారు. శ్రీ ఫెర్నాండెస్‌ను ఆరోగ్య కారణాల దృష్ట్యా ఆసుపత్రిలో చేర్చినట్లు పార్టీ ప్రతినిధి చెప్పారు.

కృష్ణాజిల్లాలో పొదుపు ఉద్యమం

రు. 50 లక్షల సేకరణకు నిర్ణయం

విజయవాడ, నవంబరు 3 : జాతీయ పొదుపు పక్షోత్సవాలసందర్భంగా కృష్ణాజిల్లాలో 50 లక్షల రూపాయలను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నామని కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి ప్రకటించారు.

చిన్న మొత్తాల సేకరణకు మార్గాలను కనుగొనేందుకుగాను ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన అధికారులు, అనధికారుల సమావేశంలో శ్రీ శాస్త్రి మాట్లాడుతూ అన్ని జాతీయ ఉద్యమాలలో కృష్ణా జిల్లా అగ్రగామిగా ఉన్నదని, జాతీయ పొదుపు ఉద్యమం లక్ష్యం సాధనలో కూడా అది వెనుక బడరాదని అన్నారు.

వి. టి. రామారావు కార్యక్రమం

రాష్ట్ర జాతీయ పొదుపు సలహా సంఘం ఉపాధ్యక్షుడు, ప్రముఖ సినీ నటుడు శ్రీ వి. టి. రామారావు నవంబర్ 5వ తేదీ ఉదయం 11 -30 గంటలకు విజయవాడ నవరంగ్ థియేటర్‌లో జరిగే ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తారు. విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడుసభను ప్రారంభిస్తారు. జిల్లాకలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి సభకు అధ్యక్షత వహిస్తారు. జాతీయ పొదుపు ఉద్యమానికి రూ 500కు తక్కువ కాకుండా సొమ్ము కట్టిన వారందరూ ఈ సభలో పాల్గొనవచ్చును.

శ్రీ ఎస్. టి. రామారావు ఆ తర్వాత సాయంకాలం 4 -30 గంటలకు విజయవాడ ఎన్.ఆర్.ఆర్. సి.వి.ఆర్. ప్రభుత్వకళాశాలలో ప్రసంగిస్తారు.

జిల్లాలో పొదుపు మొత్తాల సేకరణలో గణనీయంగా కృషి చేసిన వారికి ప్రశంసా పత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు.

ఆకాశవాణి

గురువారం, నవంబరు 5

హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ:—6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పాఠం 7.45 సంకీర్తనం 8.30 విజయవాడవాణి.

మ:—12.05 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 బి. రాజంఅయ్యర్ 1.40 చిత్రసీమ.

సా:—5.55 ప్రసార విశేషాలు 6.25 వ్యవసాయదారులకు 6.15 గ్రామ లక్ష్మి 7.15 పురాణ కాలక్షేపం 7.30 జానపద గేయాలు 7.45 వాద్య సంగీతం 8.30 మీరు కోరిన పాటలు 9.15 మేధావుల సదస్సు 9.30 రసమంజరి 10.00 బి. రాజం అయ్యర్ 10.35 జనగణమన.

హైదరాబాద్ -బి

కడప:—333.3 మీ
విశాఖపట్నం:—322.6 మీ
సా:—5.55 నుండి రా:—10.35 వరకు.

(217.4 మీ)

ఉ:—6.30 వందేమాతరం 6.45సుగం సంగీత్ 7.00 తార్ షెహనాయ్.

మ:—2.00 సేక్ దా ఉంద్ : తబ్లా 2.20 తబ్లా 2.50 సుగం సంగీత్.

రా:—7.00యువభారతి 8.00 పండిట్ జస్‌రాజ 8.25 దేశబంధు చిత్తరంజన్9.00 చిత్రవట్‌సే 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 పాంథ సమయ 7.15 సంగీత శిక్షణ7.30 సంస్కృతపాఠం 7.45 సుబద్ధ సంగీత్ 8.30 వేణువు.

మ:—12.05 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వీణువు1.40 సినీ పాటలు 2.01 పి. సత్యనారాయణ.

సా:—5.30 పి. సత్యనారాయణ 5.55 స్థానిక ప్రకటనలు 6.15 బాలవినోద 6.25 వ్యవసాయదారులకు 6.45 చిత్రత రంగిణి 7.15 పాటలసీమలు 7.45యువభారతి9.30 రసమంజరి 10.00 ఎం.ఎల్. వసంతకుమారి 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

(416.7 మీ)

ఉ:—6.35 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 నాదస్వరం 8.45 చిత్ర నాదం 9.30 ఎమ్.ఎస్ 10.30 గీతమంజరి.

మ:—12.00 సెల్లో 12.15వాద్య సంగీతం 12.30 ఎం. ఎస్. వైద్యనాథన్ 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి.

సా:—5.30 సంగీతపాఠం 5.45మెల్లిసై 6.30 పి. ఆర్. దాస్ శతజన్మ దినోత్సవం 6.45 చిత్రగానం 8.00 దేవకీ రంగన్ 9.30 కంయష్టి ఉత్సవం 11.00 జనగణమన.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(పంచాయతీరాజ్ డిపార్టుమెంట్)

టిబ్ టెండరు నోటీసు నెం. 2/70-71 తేది23-10-70

ఈ క్రింద వివరించిన పనులకు గుర్తించబడిన ఫారములనుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ [ఆర్ డబ్ల్యు ఎస్], రిగ్స్ డివిజన్, హైదరాబాద్ వారిచే తమ ఆఫీసువందు తేది 17—11 1970 సా. 3 గంటల వరకు నిర్ణీత ఫారములలో, విడిగా విడివిడి వేరువేరుగా సీల్డు టెండర్లు అందుకొనబడి, అదే దినము సా. 3—30 గంటలకు, టెండరర్లు లేక వారి యేజెంట్లు యెదుట సదరు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు [ఆర్ డబ్ల్యు ఎస్] రిగ్స్ డివిజన్, హైదరాబాద్ వారిచేగాని లేక వారి ప్రతినిధిచేగాని తెరువబడును. టెండరు డాకుమెంట్లు తేదీ 3—11—1970 నుండి 16—11—1970 సా.,4 గంటలవరకు పనిదినము లన్నింటిలోను పని వేళలో, టెండర్లు పెట్టదలచినవారికి, దరఖాస్తుమీద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు [ఆర్.డబ్ల్యుఎస్] రిగ్స్ డివిజన్ హైదరాబాద్‌వారిచే జారీ చేయబడును. పై దరఖాస్తు వెంట, ఆయా పనికి యెదురుగా తెలుపబడిన టెండరు షెడ్యూలు ఫీరీదు అమ్మకపువన్నుతో పాటు క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డరు రూపములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు [జిల్లా పరిషత్] నల్గొండవారికి చెల్లించబడునట్లు తీసి, జతపర్చవలెను. ఈ డబ్బు యే స్థితిలో కూడా తిరుగు జమజాలదు.

టెండర్లు అందుకొనుటకు నిర్ణయించిన తేదీ అసాధారణ సెలవు దినముగా యేర్పడిన యెడల, మరునటి దినమున లోగడ నిర్ణయించబడిన వేళకే, లోగడ తెలియ జేయబడినట్లు టెండర్లు అందుకొనబడి, తెరువబడును. ఏకారణములను తెలుపక, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు [ఆర్ డబ్ల్యు ఎస్] రిగ్స్ డివిజన్, హైదరాబాద్‌వారు యే టెండరునుగాని లేక అన్ని టెండర్లను గాని త్రోసివేయు హక్కు రిజర్వు చేసికొనియున్నారు.

రేట్లన్నియు స్పష్టముగా అంకెలలోను, అక్షరములలోను, రూపాయలు మరియు పైసలలో తెలియజేయవలెను. టెండర్లవెంట ఇన్‌కంటాక్సు క్లియరెన్సు మరియు సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్లు తప్పకుండా జతపర్చి పంపవలెను. ప్రతిటెండరుతో డిపాజిటు సొమ్ము యీ క్రింద తెలిపియున్న విధముగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు [జిల్లాపరిషత్] నల్గొండవారికి చెల్లించబడునట్లు క్రాస్ చేయబడిన బ్యాంకు డ్రా జతపర్చవలెను. ఎర్నెస్టు డిపాజిటుసొమ్ము క్రింద చెక్కులు, ఎం. వో. లు, లోనము యే స్థితిలోనూ అంగీకరించబడవు.

క్రమ సంఖ్య	పనివివరము	టెండరు ఖరీదు	ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము	పనిముగించు కాలము	పనిపూర్తి చేయు తేదీ
		రు.పై.	రు.పై.		
1.	నల్గొండ డిపార్టుమెంటల్ స్టోర్సునకు ISS 1239—1958 స్పెసిఫికేషన్ ప్రకారం నిర్ణీత పొడవులకు 100 మి.మీ. వ్యాసంగల [4" వ్యాసంగల] తేలికతరగతి నలుపురంగు కేసింగు పైపులు సప్లయిచేసి, డెలివరీ యిచ్చుట—1400 మీటర్లు.	8—24	1035	1 నెం	12
2	నల్గొండ డిపార్టుమెంటల్ స్టోర్సునకు 125 మి.మీ. [5" వ్యాసం]గల "బి" తరగతి ఉక్కు కేసింగు పైపులు నిర్ణీత పొడవులకు సప్లయిచేసి, డెలివరీ యిచ్చుట—3250 మీటర్లు.	8—24	4245	1 నెం	12
	నల్గొండ డిపార్టుమెంటల్ స్టోర్సునకు 150 మి.మీ. [6" వ్యాసం]గల ఉక్కు కేసింగు "బి" తరగతి నిర్ణీత పొడవులకు సప్లయి చేసి, డెలివరీ యిచ్చుట 120 మీటర్లు.	8—24	205	1 నెం	12
4	నల్గొండ డిపార్టుమెంటల్ స్టోర్సునకు ISS స్పెసిఫికేషనుల ప్రకారం 3 నుండి 4 మీటర్ల పొడవులో రెండు కొనలందు భారమైన బరిజల్‌కస్టింగుతో 40 మి. మీ—జి.ఐ. తేలిక రకం పైపులు సప్లయిచేసి, డెలివరీ యిచ్చుట—17000 మీటర్లు.	8—24	5165	1 నెం	12
5	నల్గొండ జిల్లాలో నిర్ణీత స్థలము లందు డబుల్ గ్రైడ్ పౌండ్ పంపులు 15.24 మీటర్లు—12 మి. మీ. వ్యాసంగల జి.ఐ.స్క్రాంబర్ రాడ్ మరియు 20" × 2½" పరిమాణం గల లోయర్ బ్రాస్ బాడీ సీలింగరుతో గంటకు 500 గాలనులు తోడగల శక్తి కలిగిన వానిని—సప్లయి చేసి, డెలివరీ యిచ్చి, నెంబర్లుట — 600 నెంబర్లు.	8—24	7780	1 నెం	12
6	డబుల్ గ్రైడ్ పౌండ్ పంపులకు విడి భాగములు సప్లయి చేయుట.	8—24	1600	1 నెం	12
7.	నల్గొండ స్టోర్సునకు యీ క్రింది పరిమాణములగల కేసింగు పైపులకు తగిన 1" మందంగల 11" వ్యాసం పి ఐ స్లింగ్ సప్లయిచేసి డెలివరీ యిచ్చుట. 100 మి. మీ. వ్యాసం కేసింగ్ పైపులు 200 నెంబర్లు. 125 మి. మీ. వ్యాసం కేసింగ్ పైపులు 400 నెంబర్లు.	8—24	650	1 నెం	12
8	ఈ క్రింది పరిమాణముల కేసింగ్ పైపులు కోయుట మరియు త్రెడింగు చేయుట. ఎ] 100 మి మీ. వ్యాసంగల సర్ల కేసింగ్ పైపు బి] 120 మి. మీ. వ్యాసంగల సర్ల కేసింగ్ పైపు సి] 150 మి. మీ. వ్యాసంగల సర్ల కేసింగ్ పైపు	5—15	200	1 నెం	12
9	నల్గొండ డిపార్టుమెంటల్ స్టోర్సునకు—అందరి కేసింగ్ పైపులకు తగిన పట్టి యీ క్రింది పరిమాణముల పి. వి. స్క్రంగ్‌లు సప్లయి చేయుట. ఎ] 100 మి.మీ. వ్యాసంగలవి 20 బి] 120 మి.మీ. వ్యాసంగలవి-40 సి] 150 మి.మీ. వ్యాసంగలవి-15 నల్గొండ యందలి డిపార్టుమెంటల్ స్టోర్సునకు యీ క్రింది పరిమాణములగల పి. వి. కప్లింగులు సప్లయి చేయుట. డి] 100మి.మీ.వ్యాసంగలవి 300 ఇ] 125మి.మీ.వ్యాసంగలవి 300	5—15	120	1 నెం	12
10.	పైపు రెంచీలు, వ్రయర్సు, చైన్, మ్యూ(డ్రైవర్) పగ్గాలంటి—హాండ్ పంపులు రిపేర్లు చేయుటకు చెందిన పనిముట్ల సంచీలు సప్లయి చేయుట— 13 సెట్లు.	8—24	150	1 నెం	12
11.	నల్గొండ డిపార్టుమెంటల్ స్టోర్సునకు 4" వ్యాసం, 4½" వ్యాసం మరియు 5" వ్యాసంగల డ్రిల్ ముక్కలు సప్లయిచేసి డెలివరీ ఇచ్చుట	8—24	2960	1 నెం	12

11—4—764,
బజార్‌గాట్,
హైదరాబాద్ [ఎ.పి]

(సం) పి. ఉమామహేశ్వరరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్‌డబ్ల్యుఎస్)
రిగ్స్ డివిజన్ : : హైదరాబాదు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ

దిగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

టెండరు స్పెసిఫికేషను నెం. 6 / LS / SE / PC / 70 71

ప్రొసీడింగ్సు నెం. SE / PCC / LS / JE 1 / F 15 / 4364 / 70 Dt 27 10—70

దిగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకు సంబంధించిన ఈ దిగువ పట్టికలో ఉదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు పనుల పూర్తి వివరాలు, మూవరింటెండింగు ఇంజనీరువారికి తేది 2—12—1970 న 3—00 గంటలలోపున అందునటుల పంపగోరడమయినది.

| క్రమ సంఖ్య. | పనియొక్క వివరములు | కాంట్రాక్టు మొత్తం (సుమారు) రూపాయలలో | టెండరు ఖరీదు (5% అమ్మకపు పన్నుతోసహా) రూపాయలలో | ధరావతు మొత్తం రూపాయలలో | పని పూర్తిచేయుటకు నిర్ణయించబడిన కాలపరిమితి (నెలలలో) | కాంట్రాక్టు పద్ధతి | టెండరు పెడ్యూళ్ల కొరకు

బెంగాల్‌లో పి. డి. చట్టం పునరుద్ధరణ

నిజలింగప్ప సుముఖత

న్యూఢిల్లీ, నవంబరు 3: పశ్చిమ బెంగాల్‌లో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం తిరిగి అమలు జరుపాలని సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప అభిప్రాయపడుతున్నారు.

విలేకరులతో యిష్టాగోష్ఠిలో శ్రీ నిజలింగప్ప నిన్న ప్రసంగిస్తూ పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందనీ అదుపుచేయ లూ నట్టాన్ని తిరిగి అమలు జరుపాలనీ అన్నారు.

బెంగాల్‌లో నక్సలైట్లను, తదితర సమాజ వ్యతిరేక శక్తులను అదుపులోకితీసుకు రావాలంటే తీవ్రమైన చర్యలు అవసరం. బీహార్‌లోని కొన్ని ప్రాంతాలలో నక్సలైట్లు తీవ్రంగా పని చేస్తున్నారు. ఆ రాష్ట్రంలో పరిస్థితి కూడ బాగా లేదు. బెంగాల్‌లో శాంతిభద్రతల పరిస్థితి ప్రభుత్వానికి ప్రతిష్టాకరంగా లేదు. ఈ ఒక్క అంశంపైననే కేంద్ర ప్రభుత్వం రాజీనామా చేయవచ్చు పని శ్రీ నిజలింగప్ప అన్నారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ కొంతకాలం నుండి తీవ్రమైన గాని ఆర్. ఎస్. ఎస్. గాని దవుర్జన్య చర్యలు జరుపటం లేదనీ, అని దవుర్జన్య చర్యలను తిరిగి మొదలుపెడితే వాటి పై కూడా గట్టి చర్యలు తీసుకొనా లనీ అన్నారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం ఆమోదించటంలో పార్లమెంటులో వ్యతిరేకత వెలిబుచ్చిన సంస్థా కాంగ్రెసు యిప్పుడు తమ విధానాన్ని మార్చుకొన్నదా అని ఒక విలేకరి అడుగగా ఆ విషయం పై తాము సహచరులతో చర్చలు జరుపగలమని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

బెంగాల్‌లో యింతవరకు 150 మంది పోలీసులు వధింపబడ్డారు. అయినప్పటికీ యింకా కొంతమంది అక్కడి సమస్య శాంతి భద్రతలకు సంబంధించినదే అని భావిస్తున్నారా? అని సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

భారత ప్రభుత్వం సోవియట్ యూనియన్ పై విశేషంగా ఆధారపడటంవలన ప్రజలను కల్లోలపరుస్తున్నది అని ఆయన చెబుతూ అమెరికా అధ్యక్షుడు నిక్సన్ చేసే విందులో పాల్గొనటానికి శ్రీమతి గాంధీకి వ్యవధి లేక పోయింది కాని జెనీవాలో ఒకరోజు ఊరికే గడపటానికీ, మాస్కోలో రష్యా ప్రధానితో చర్చలకు సమయం దొరికింది అని విమర్శించారు.

మాస్కోలో శ్రీ కోసిగిన్‌తో సోవియట్ ప్రచురించిన చిత్రపటాలను గురించి శ్రీమతి గాంధి చర్చించినట్లు వార్తలు వచ్చాయని ఒక విలేకరి అనగా మాస్కో యిచ్చిన హామీలను గురించి భారత దేశంలో ప్రచారం ఎక్కువగా వుండటం ఆశ్చర్యకరంగా వుంది గాని యీ విషయంలో రష్యా ఏమీ చెప్పటమే లేదు అని ఆయన నిరసించారు.

శ్రీమతి గాంధి కమ్యూనిస్టుల పై ఆధారపడటం మానివేస్తే ఆమెను పడగొట్టాలని సంస్థా కాంగ్రెసు భావించడం లేదని యిటీవల శ్రీ పాటిల్ చేసిన ప్రకటన గురించి ఒక విలేకరి ప్రశ్నించగా శ్రీ పాటిల్ భావాలతో తాము శ్రీ మొరార్జీ ఏకీభవిస్తున్నామనీ కమ్యూనిస్టుల పై ఆధారపడటం మాని వేస్తే శ్రీమతి గాంధిని తమ పార్టీ బలపర్చే విషయం ఆలోచించగలమనీ ఆయన అన్నారు.

—:o:—

సంస్థాకాంగ్రెస్ అధ్యక్ష పదవి

నిజలింగప్ప వారసునిపై ఊహాగానాలు

న్యూఢిల్లీ, నవంబరు 3: శ్రీ నిజలింగప్ప ప్రస్తుతం పదవీ కాలం ముగిసిన తర్వాత సంస్థా కాంగ్రెసు అధ్యక్షులు ఎవరు ఉండాలన్న సంగతి గురించి పార్టీ నాయకత్వం ఇంతవరకు ఇష్టాగోష్ఠిగా గాని లాంఛనపూర్వకంగా గాని చర్చలు జరుపలేదు.

ప్రస్తుత అధ్యక్షుని పదవీకాలం రేపు డిసెంబర్‌తో ముగుస్తుంది.

శ్రీ నిజలింగప్ప విన్నిక్కడ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ ఇంకా బోలెడంత వ్యవధిఉన్నదని ఏదో ఒకరోజున ఈ వ్యవహారం గురించి చర్చించ గలమని అన్నారు.

పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి తారకేశ్వరి సిన్హా పార్టీ అధ్యక్షురాలు కావచ్చునంటూ బొంబాయి వార్తాపత్రిక ప్రచురించిన వార్తను ఒక విలేకరి శ్రీ నిజలింగప్ప దృష్టికి తెచ్చారు.

44 సంవత్సరాల వయస్సు గల శ్రీమతి సిన్హా ఉత్తమమయిన అధ్యక్షులు కాగలరాఅని అడుగగా శ్రీ నిజలింగప్ప చిరునవ్వు నవ్వుతూ ఆమె చొరవ, తెలివితేటలు గల వ్యక్తి మంచి వక్త అని అన్నారు.

కాంగ్రెసు వ్యవస్థా ఎన్నికలు డిసెంబర్‌లో కాకుండాజనవరిలోజరుగవలసి ఉన్నప్పటికీఅధ్యక్షి పదవి నుంచి తప్పుకోవాలని శ్రీ నిజలింగప్ప గట్టిగా నిశ్చయించుకొన్నట్లయితే ఆయన వారసులు ఎవరు అన్న సంగతి గురించి పార్టీ వర్గాలలో ఊహాగానాలు జరుగుతున్నాయి.

పదవిలో కొనసాగాలా తప్పుకోవాలా అన్న విషయమై శ్రీ నిజలింగప్ప ఇంత వరకు ఒక నిర్ణయానికి రాలేదు. పార్టీ నాయకులలో అభిప్రాయాలు రెండురకాలుగా ఉన్నాయి. శ్రీ నిజలింగప్ప కొనసాగాలని కొందరుఅభిప్రాయపడుతున్నారు. నాయకత్వంలో మార్పు అవసరమనీ, యువకులయిన వారికి బాధ్యత అప్పగించాలని మరి కొందరు భావిస్తున్నారు.

శ్రీ నిజలింగప్పకు వారసులుగా శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి, రావ్, సుభాగ్ సింగ్ పేర్కు పార్టీ వర్గాలలో వినవస్తున్నాయి.

అయితే పార్లమెంటరీ పార్టీకి తాను నాయకుడుగా ఉన్నందువల్ల అధ్యక్ష పదవికి పోటీ చేయడానికి డాక్టర్ సింగ్ సుముఖంగా లేరని తెలుస్తుంది. పార్టీ అధ్యక్షులుగా ఉండాలని తనను ఎవరయినా కోరిన పక్షంలో శ్రీ రెడ్డి కూడా అందుకు అంగీకరించరని అనుకొంటున్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వానికీ పార్టీకీ మధ్యన సామరస్యంగా పూర్తిగా ఆంధ్ర రాజకీయాలలో నిమగ్నమై ఉండాలని నిర్ణయించుకొన్నట్లు శ్రీ రెడ్డి ఇటీవల ప్రకటించారు.

—:o:—

ధాన్యం కొనుగోలు: మిల్లర్లకు కలెక్టరు హెచ్చరిక

(స్వకీయ విలేఖరి)

బందరు, నవంబరు 3: ఈ ఏడాది మొదటి పంట వరి బాగా ఉన్నందున ఫుడ్ కార్పొరేషనుకు నిర్ణయించిన ఒక లక్షా ఇరవయి అయిదువేల టన్నుల బియ్యం సరఫరా సక్రమంగా జరపాల్సి ఉంది. ధాన్యం క్వింటాలుకు రు. 51లు ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారమే మిల్లర్లు కొనుగోలుచేయాలి. ధాన్యాన్నితక్కువధరకు మిల్లర్లు కొరుతున్నట్లు ఫిర్యాదులు రాకుండా ఈ వర్తకం చేసే మిల్లరు, వ్యవసాయదారులు కృష్ణా కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి, మిల్లర్లమ హెచ్చరించారని ఈ జిల్లా మిల్లర్లు సమావేశం శనివారం యిక్కడి కలెక్టరు కార్యాలయంలో జరిగినదని జిల్లా సరఫరాల అధికారి శ్రీ టి. మునిరత్నం నేడు చెప్పారు.

—:o:—

మారిషస్‌లో నౌకా స్థావరం

బ్రిటన్‌కు అనుమతి: మారిషస్ మంత్రి ప్రకటన

లండన్, నవంబరు 3: హిందూ మహాసముద్రంలో భద్రతపై తమ దేశంలో బ్రిటన్‌కు ఒక నౌకా స్థావరం ఏర్పాటు చేసుకొనటానికి అనుమతి యివ్వటానికి మారిషస్ సిద్ధపడినట్లు మారిషస్ విదేశాంగ మంత్రి శ్రీ గిటన్ డువన్ నేడు ప్రకటించారు.

హిందు మహాసముద్రంలో భద్రతకు దక్షిణ ఆఫ్రికా తోడ్పడ గలదు గాబట్టి, దక్షిణాఫ్రికాకు యుద్ధ నౌకల వంటి నౌకాబల సామగ్రిని బ్రిటన్ సరఫరా చేయటంపై తమ దేశానికి అభ్యంతరం లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. అయితే అణచివేత చర్యలకు ఉపయోగించే ఆయుధాలను బ్రిటన్ దక్షిణాఫ్రికాకు యివ్వరాదని తమదేశం భావిస్తున్నదు అని ఆయన తెలిపారు.

దేశంలో భద్రతకై అవసరమైతే బ్రిటన్ సహాయం కోరటానికి బ్రిటన్‌తో మారిషస్ ఒక ఒప్పందం చేసుకున్నట్లు కూడా ఆయన తెలిపారు.

పిడుగుపాటుకు 11 మందికి గాయాలు

పుదుక్కాడ్‌లో సంఘటన

త్రిచూర్, నవంబర్ 3: ఇక్కడకు సమీపాన గల పుదుక్కాడ్‌లో నిన్నమధ్యాహ్నం పిడుగుపాటుకు యిద్దరు పిల్లలతో సహా 11 మంది గాయపడ్డారు.

గాయపడిన వారిలో ఆరుగురు జవులిమిల్లు కార్మికులు, ముగ్గురు ఆ సమీపంలో గల పెంకుల ఫ్యాక్టరీ కార్మికులు.

పౌర రక్షణ దళాల పటిష్ఠతకు చర్యలు

పాకిస్తాన్ సైనికసన్నాహాలదృష్ట్యా ప్రభుత్వం నిరయం: రక్షణశాఖ సహాయమంత్రి ప్రకటన

గాంధినగర్ గుజరాత్, నవంబర్ 3: పాకిస్తాన్‌లోసైనికసన్నాహాలుజరుగుతున్నదృష్ట్యా దేశంలోని పౌరరక్షణ విభాగాలను పటిష్ఠం చేయడం జరుగుతుందని రక్షణశాఖ సహాయ మంత్రి శ్రీ ఎస్. ఎస్. మహిదా నిన్నిక్కడ ప్రకటించారు.

ఈ పథకం క్రింద ప్రాంతీయ సైన్యాన్ని హోంగార్డ్ దళాలను, గ్రామీణ రక్షణ దళాలను పటిష్ఠం చేయగలమని ఆయన అన్నారు.

గుజరాత్‌లో పౌరరక్షణ పథకాల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్‌తో చర్చలుజరిపినఅనంతరం విలేకరులతోమాట్లాడుతూ శ్రీ మహిదా పై విషయాలు తెలియచేశారు.

సుదీర్ఘమయిన తీరప్రాంతం ఉన్న గుజరాత్‌లో నౌకా శిక్షణ కళాశాలను ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఈ సందర్భంలో రక్షణశాఖకు చెందిన సాంకేతిక నిపుణుల సంఘం గుజరాత్‌ను సందర్శించ గలదని ఆయన చెప్పారు.

—:o:—

నిరుద్యోగులైన ఇంజనీర్లకు పథకం

తమిళనాడులో

మద్రాసు, నవంబర్ 3: నిరుద్యోగులుగా వున్న అరువందల మందిఇంజనీరింగ్ పట్టభద్రులను, నెయ్యి మంది డిప్లొమాదారులను 8 వందల మంది చేతివృత్తుల వారిని వేతనం పై అప్రెంటిస్‌లో తీసుకుని శిక్షణ యివ్వే ప్రత్యేక పథకాన్ని తమిళనాడు ప్రభుత్వం మంజూరు చేసింది.

ఉపాధి సంపాదన్న పీరి అవకాశాలను మెరుగుపర్చడం, స్వంతంగా సంస్థలు స్థాపించుకునేందుకు అవకాశమైన స్వావలంబనను వారు సంపాదించుకునేలా చేయడం ఈ పథకం లక్ష్యం.

ఈ పథకం రెండు సంవత్సరాలు అమలులో వుంటుంది.

—:o:—

స్వరణ్ సింగ్ టర్కీ రాక

ఇస్తాంబుల్, నవంబరు 3: టర్కీలో మూడు రోజుల పర్యటనకై భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న యిచ్చటకు వచ్చారు.

నిన్న సాయంత్రం ఆయన అంకారా వెళ్లి టర్కీ అధ్యక్షుడు సెవెడెట్‌ను, విదేశాంగమంత్రి ఇహిన్ సాబ్రి మొదలైన వారితో చర్చలు జరుపగలరు.

ద్వివిధ పన్నుల పద్ధతి నివారణ

భారత్, సింగపూర్‌ల చర్చలు ప్రారంభం

సింగపూర్, నవంబర్ 3: సింగపూర్, భారత్‌ల మధ్య ద్వివిధమయిన పన్నుల విధింపు పద్ధతిని తొలగించేందుకు ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవడం కోసం ఉభయ దేశాల మధ్య ప్రాథమిక చర్చలు ఇక్కడ ప్రారంభమయినాయి.

కావేరీ జలాల సమస్యలో జోక్యం

ప్రధానికి మైసూరు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

బెంగుళూరు, నవంబరు 3: కావేరీ నదీ జలాల పంపిణీ సమస్యలో జోక్యం చేసుకొనవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నిన్న విజ్ఞప్తి చేశారు.

ఈ సమస్య పై తీర్పు యివ్వటానికి ఒప్పందతో ట్రిబ్యునల్‌ను నియమించరాదని కూడ ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

ప్రధానికి మైసూరు ముఖ్యమంత్రి నిన్న ఒక లేఖ వ్రాశారు.

కావేరీ నదీ జలాల సమస్య పై మైసూరు తమిళనాడు కేరళ రాష్ట్రాల మధ్య సంప్రదింపులు అన్ని విధాలా పూర్తి అయినప్పుడు కేంద్ర నీటిపారుదల శాఖ పై భారిని మైసూరు ముఖ్యమంత్రి అంగీకరించలేదు. ఈ అంశం పై మరి కొంత చర్చలు జరుపటానికి తాము సిద్ధంగా వున్నట్లు ఆయన ప్రధానికి తెలియచేశారు.

మైసూరు తలపెట్టిన హేమవతి, కుబని ప్రాజెక్టుల నిర్మాణానికి అనుమతి యివ్వవలసిందిగా కేంద్ర నీటి పారుదల శాఖను సలహా యివ్వవలసిందిగా ప్రధానికి శ్రీ వీరేంద్ర పాటిల్ విజ్ఞప్తి చేశారు.

ఈ రెండు ప్రాజెక్టులకు కేంద్రం అనుమతి యివ్వకపోతే రాష్ట్రం ప్రజల ఆగ్రహం మీద పడి పోతుందనీ, తీవ్ర పరిణామాలు ఏర్పడ వచ్చనీకూడ ఆయన స్పష్టం చేశారు.

మైసూరు ప్రజల న్యాయమైన యీ కోర్కెను నెరవేర్చడం తగదని కూడ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఇటీవల మద్రాసులో జరిగిన చర్చలను గురించి శ్రీ పాటిల్ ప్రస్తావించి హేమవతి ప్రాజెక్టు పై కేంద్ర నీటి పారుదల మండలి చేసిన ప్రతిపాదనపై చర్చలు సమగ్రంగా జరుగనే లేదనీ, కృష్ణా ప్రాజెక్టు గురించి అసలు ప్రస్తావించలేదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

కావేరీ జలాల అంశం పై పూర్తిగా చర్చలు జరుగక ముందే కేంద్ర నీటిపారుదల మంత్రి ఒక ప్రకటన చేస్తూ ఒప్పందం కుదరలేదని చెప్పటం ఆశ్చర్యకరంగా వున్నదని కూడా మైసూరు ముఖ్యమంత్రి అన్నారు. అందుచేత యీ విషయంలో ప్రధాని జోక్యం చేసుకొనాలని తాము కోరుతున్నట్లు శ్రీమతి గాంధికి వ్రాసిన లేఖలో శ్రీ పాటిల్ తెలిపారు.

చెన్న బస్సు ప్రకటన

కొత్త కాంగ్రెసు శాసనసభ్యుడు మాజీ మంత్రి అయిన శ్రీ హెచ్. ఎం. చెన్నబసప్ప నిన్న ఒక ప్రకటన చేస్తూ, కావేరీ లోయలో శాస్త్రీయ పద్ధతులపై తమిళనాడు చేపట్టిన నీటి పారుదల కార్యక్రమాలకు మైసూరు అభ్యంతరం పెట్టబోదని తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ చేస్తున్న ప్రకటనలను శ్రీ బసప్ప విమర్శిస్తూ కేంద్రం పై ఆరోపణలు చేయటం తగదనీ, ముఖ్యమంత్రి ప్రకటనలు రాజకీయ ఉద్దేశంతో కూడినవనీ అన్నారు.

ఆస్ట్రేలియాలో వీరేంద్రపాటిల్ పర్యటన

ఆస్ట్రేలియాలో రెండు రోజుల ఎద్దుల పందెం జరిపింది తమను ఆ దేశంనుండి అవమానం అందిందనీ దీనిని ఆమోదించాలని తాము అనుకుంటున్నామనీ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ పాటిల్ నిన్న విలేఖరులకు తెలిపారు. డిసెంబర్ వివరాలు గానీ, బడ్జెట్ మొదట్లో గాని తాము ఆస్ట్రేలియాలో పర్యటించవచ్చునని కూడ ఆయన తెలిపారు.

స్థాపితం: 1911 ఫోన్: 35690
తంతి: "KINGBEEDI"

ముఖ్య ప్రకటన

ప్రజలు, అభిమానులు, వ్యాపారులు, చిల్లర వ్యాపారులు గమనించగోరదగినది.

బీడీలు తయారుచేయు మూల వనులుల ఖరీదు హెచ్చిన కారణంగా కరీం బీడీలు తేది 1-11-70 నుండి క్రింద కనబరచిన ధరలకు విక్రయించబడును.

K.B. కరీం బీడీలు

500 బీడీలుగల బస్తా ఒకటికి	రు. 228-00
25 బీడీలుగల కట్ట ఒకటికి	0-26

గమనిక: లోగడ 480 బీడీలుగల బండిల్ తేది 1-11-70 నుండి 500 బీడీలు గల బండిల్స్‌గా కరీం బీడీలు ప్యాక్ చేయబడుచున్నవి.
లోగడ 24 బీడీలు గల కట్ట ఒకటికి యిప్పుడు 25 బీడీలు గలదిగా అమ్మకం చేయబడును.

ప్రియులు ప్యాకెట్లు పైన తెలిపిన ధరలకే కొనగోరుచున్నాము, తయారు చేయువారు

ఎ సత్తార్ ఖాన్,
ప్రొపరయిటర్ కరీం బీడి ఫ్యాక్టరీ & ప్రెస్,
55-సి, బేసిన్ బ్రిడ్జి రోడ్, మద్రాసు-21.

నకిలీలు చూసి మోసపోకండి!

Paramount

నల్లులా?

మీరు నల్లుల్ని చంపాలా? స్మైటాక్స్ గల క్రొత్త టిక్-20తో మూక ఉమ్మడిగా చంపండి.

క్రొత్త టిక్-20

ఎక్కువ నల్లులను, ఎంతో త్వరగా చంపుతుంది.

టాటా సైనన్ ఉత్పత్తి

పరికరమును చూడండి. బట్టలను ఆరుసారి జారించినప్పుడు కొంచెము టినోపాల్ వేయండి. అప్పుడు చూడండి. బట్టలు, పంట శెలగా, కళ్ళ మిరుమిట్లుగొలిపేలా అన్నమాట! టినోపాల్ ఎంత శెలగా చేస్తుంది! మీ నోళ్ళాలు, చీరలు దుస్తులు తువ్వాళ్లు మెరవడమే మెరుపు అంటాయి!

దానికయే అర్థం? బట్టలు ఒక పెపా కూడ కాదు! టినోపాల్‌ను కొనండి రెగ్యులర్ ప్యాక్, మిశ్రమము ప్యాక్ మరియు బార్స్‌కు సరిపోయే పొడ్లమ—మూడు ప్యాకింగులలో అభిప్రాయం.

® టినోపాల్ బి.ఎల్. గైగి ఎస్.ఎ. బాసెల్ స్విట్జర్లాండ్‌వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.

సుప్రీమ్ గైగి లిమిటెడ్, పి.ఓ. బాక్స్ 11050, బొంబాయి 28 బి ఆర్

Shilpi HPMA 12/70 Tel

మీకు ఏ కారణము వల్ల తల నొప్పి వచ్చినా అది ఒకే ఒక సారిడన్‌తో మటుమాయమై పోతుంది

ఒకే ఒక సారిడన్ నొప్పిని త్వరగా పోగొట్టుతుంది. ఇంతేగాక, అందులో వున్న ప్రత్యేక పదార్థముల వలన సారిడన్ తల నొప్పి, ఒంటి నొప్పి లేక పళ్ల నొప్పితోడాటు కలిగే భారమును పోగొట్టును మరియు మీకు హాయి నవోత్సాహమును కలిగించును. అదే సారిడన్ ప్రత్యేకత!

సారిడన్ 'రోష్'

HTA-VT.8421 TEL

'రోష్' తయారీ ఎకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — ఇంటిగ్రేటెడ్ మిల్కు ప్రాజెక్టు.

టెండరు నోటీసు నెం. 78/-70-71

కొత్త రూల్సు అనుసరించి పి.డబ్ల్యు.డి. యందు రిజిస్టరుకాబడిన కంట్రాక్టర్లు మరియు పేరుగల కంపెనీలవంటి ఎగ్జిక్యూటివు ఇంజనీరు, ఇంటిగ్రేటెడ్ మిల్కు ప్రాజెక్టు, హైదరాబాద్-40 వారికే ఈ దిగువ పేర్కొన్న పనికి సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	పని పేరు	కాంట్రాక్టు నుమారు విలువ	ఎర్నెస్టు డబ్బు మొత్తం	కాంట్రాక్టు ఫారము	కాంట్రాక్టు క్లాసు	పని పూర్తి కావలసిన కాలము	టెండరు షెడ్యూళ్ల ఖరీదు	టెండరులు అందుకొను ఆఖరు తేది	టెండరు తెరువబడు తేది
1	2	3	4	5	6	7	8	9	10
కడపజిల్లా మైదుకూరు నందలి పాలశీతల కేంద్రమునకు విస్తరణ కార్యక్రమము.		రూ. 2.00 లక్షలు	రూ. 5000	LS	IIIవ తరగతి అంతకు పైన	6 నెలలు	రు. పై. 20.60	2-12-70 సాయంత్రము 3 గంటలవరకు	2-12-70 సాయంత్రము 3.30 గంటలకు

1. టెండరు డాక్యుమెంట్లకై పంపు దరఖాస్తుతో రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు కాపీ జతపర్చి, సదరు దరఖాస్తును ఎగ్జిక్యూటివు ఇంజనీరు, ఇంటిగ్రేటెడ్ మిల్కు ప్రాజెక్టు, లాలాపేట, హైదరాబాద్-40 ఆఫీసునకు 25-11-1970 తేదినాటికి లేక అంతకు ముందుగా తెలుసుట్లు పంపవలెను. కొత్త రూల్సు ప్రకారం రిజిస్ట్రేషన్ చేయబడిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు కాపీ దాఖలు చేయువారే టెండరు షెడ్యూళ్ల నమూనా చేయబడవు.

2. సదరు టెండరు డాక్యుమెంట్లు ఎగ్జిక్యూటివు ఇంజనీరువారి ఆఫీసునందు 10-11-1970 నుండి 30-11-1970 తేది వరకు పని దినములలో వినియోగ సమయము లభించగలవు. టెండరు డాక్యుమెంట్లు తేది 21-11-70 వరకు మాత్రమే పోస్టుద్వారా పంపబడును. టెండరు డాక్యుమెంట్లు పోస్టులో పంపగోరువారు రూ 3/- అదనముగా చెల్లించవలయును. పోస్టులో పంపిన టెండరు డాక్యుమెంట్లు ఆలస్యంగా చేరుటకు లేక సరిగా చేరకుండుటకు, యీ డిపార్టుమెంటువారు బాధ్యులు కారు.

3. పై టెండరు డాక్యుమెంట్ల ఖరీదును ఖజానాలో "యు-రెమిటెన్సెస్-పి. డబ్ల్యు. డి. III అండర్ రెమిటెన్సెస్ ఎగైన్‌స్ట్"-అనే శీర్షికింద, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇంటిగ్రేటెడ్ మిల్కు ప్రాజెక్టు, హైదరాబాదు-40 వారి పేరునకు చెల్లించి పొందిన ఒరిజినల్ చలానాకూడా టెండరు పెడ్యూళ్ళకై పంపు దరఖాస్తుకు జతచేసి పంపవలెను. ఏ స్థితిలోగాని టెండరు ఫారములకై చెల్లించిన సొమ్ము తిరిగి యివ్వబడదు. రాయితీ లేక చెక్కులు అంగీకరింపబడవు.

4. పైన తెలుపబడిన ఎర్నెస్టు మనీ డిపాజిట్లు ఈ క్రింద వివరించిన శీర్షికలు అనుసరించి టెండరు పెడ్యూళ్ళకై పంపు దరఖాస్తుతో పాటు జతపర్చి పంపవలయును. రాయితీగాని లేక చెక్కులుగాని అంగీకరింపబడవు.

మేజర్ హెడ్:— "ఎ. డిపాజిట్సు అండ్ అడ్వాన్సెస్ పార్టు II అడ్వాన్సెస్ నాట్ బేరింగ్ ఇంటరెస్టు, అదర్ డిపాజిట్స్ ఆన్ అకౌంట్ ఆఫ్ డిపార్టుమెంటల్ అండ్ అడిషియల్ డిపాజిట్సు, సివిల్ డిపాజిట్స్, రెవిన్యూ డిపాజిట్స్, ఎర్నెస్ట్ మనీ డిపాజిట్సు ఆఫ్ కాంట్రాక్టర్స్ ఆన్ పేపర్ ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు ఇంటిగ్రేటెడ్ మిల్కు ప్రాజెక్టు, హైదరాబాదు-40 ఫర్ ది వర్క్ యూజ్ ఆఫ్"

5. నిబంధనము తెలుపబడుగానే ఏ టెండరు ఆయినను లేక అన్ని టెండర్లు ఆయినను త్రోసివేయుటకు అధికారమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇంటిగ్రేటెడ్ మిల్కు ప్రాజెక్ట్, హైదరాబాద్ వారు రిజర్వు చేసికొనియున్నారు.

6. డిపాజిట్ మెంటు వారికే సమ్మతి చేయబడు నిర్ణీత ఫారములోనే టెండర్లు, దాఖలు చేయవలెను. సదరు టెండర్లు సీల్డు కవరులో 'టెండర్లు' అని మార్కు చేసి పంపవలెను

కె. రామకృష్ణరావు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు, ఇంటిగ్రేటెడ్ మిల్కు ప్రాజెక్టు, హైదరాబాదు-40

గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం. కార్తీక శు. పంచమి 1970 సం. నవంబరు 4 బుధవా. బుధ: పంచమి: ఉ 10.07, పూర్వాషాడ రా. 1.29, వర్జ్యం: ప. 11.26 మొదలు 1.00 వరకు.

1970 సం. నవంబరు 5 గురువారం గురు: షష్ఠి: ఉ. 8.46 ఉత్తరాషాడ: రా. 12.39, వర్జ్యం: ఉ. 9.13 మొదలు 10.45 వరకు. తె. 4.28 మొదలు 6.00 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ వధముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ సాధారణనామ సం. కార్తీక శు. పంచమి
బుధవారం

భారత్-నేపాల్ సంబంధాలు

—:o:—

భారత్ నేపాల్‌ల మధ్య కొత్త వర్తక ఒడంబడికకు సంబంధించిన మంతనాలు విఫలమైనాయి. తాత్కాలికంగా పూర్వపు ఏర్పాట్లనే కొనసాగించడానికి దౌత్య స్థాయిలో మంతనాలు జరుగుతున్నాయి. 1960 లో కుదిరిన ఒప్పందం ఈ సంవత్సరం అక్టోబరు 31 అర్ధరాత్రితో అంతమైపోయింది. కొత్త ఒడంబడికి కుదరలేదు కనుక ఏవో మధ్యంతర పు ఏర్పాట్లు చేసుకోవలసి ఉంటుంది. కాబట్టి భారత ప్రభుత్వం ఎవరికి ఇబ్బంది లేని పద్ధతిలో పూర్వపు ఏర్పాట్లనే కొనసాగించవలసినదిగా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తున్నది. ఉభయ దేశాల మధ్యను వర్తక వ్యాపారాలకు, సరుకు రవాణా సౌకర్యాలకు సంబంధించి తాత్కాలికమైన ఏర్పాట్లు ఉభయులకు సంతృప్తి కలిగించే విధంగా కుదిరేవరకు ఈ ఏర్పాట్లు అమలులో ఉండగలవని చెప్పబడుతున్నది.

న్యూఢిల్లీలో ఉభయ దేశాల మధ్యను కొత్త ఒప్పందం విషయమై జరిపిన మంతనాలు విఫలం కావడానికి కారణాలు ఏమో వివరిస్తూ నేపాల్ వాణిజ్య మంత్రి ఖాట్మాండులో కొన్ని మాటలు చెప్పారు. భారత దేశం మీదుగా నేపాల్‌కు, నేపాల్ నుంచి సరకులు రవాణాకు, నేపాల్ చేసిన ప్రతిపాదనను భారత దేశం అమోదించ లేదని, నేపాల్‌లో పరిశ్రమలు ఉత్పత్తి చేస్తున్న సరుకుల ఎగుమతి విషయమై ప్రత్యేక సమాధానం అవసరమని భారత దేశం పట్టుబట్టిందని ఆయన ఆ మాటలలో ఆరోపించారు. ఈ ఆరోపణ ఎంతవరకు సమంజసమో తెలియదు. కాని ఢిల్లీలోని అధికార వర్గాల వారు మాత్రం ఆయన చెప్పిన మాటలన్నట్లు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేయడమే గాక, వివరణలు కోరడం బాగుంటుందని అనుకుంటున్నట్లు తెలుస్తున్నది.

భారత దేశం నేపాల్ మధ్య వర్తక వాణిజ్య ఒప్పందం సందర్భంలో కొన్ని అభిప్రాయభేదాలు ఉన్నాయన్న మాటను ఎవరూ కాదనడం లేదు. అయితే ఈ మంతనాలు ఇంతకాలం సాగి, సాగి చివరకు ఇట్లా విఫలం కావడం ఎవరికీ నా విచారాన్ని కలిగిస్తుంది. ముఖ్యంగా రెండు ఇరుగు పొరుగు రాజ్యాలకు ఒక ఒప్పందం కుదిరడానికి ఎన్ని అవాంతరాలు వచ్చిపడుతున్నాయో చూస్తే అది విచిత్రమే అనిపిస్తుంది. భారత దేశంతో కొత్త ఒప్పందం విషయంపై జరిపిన మంతనాలలో నేపాల్ అవలంభించిన వైఖరిని గురించి కొన్ని మాటలు వినవస్తున్నాయి. రాధికాపూర్ ద్వారా తూర్పు పాకిస్తాన్‌కు తమకు సరకుల రవాణాకు సౌకర్యం కల్పించాలని నేపాల్ కోరిందని, కొన్ని కొన్ని సరకుల విషయంలో ఎన్.టి.సి.క ప్రాముఖ్యం ఇవ్వాలని భారత దేశం చేసిన ప్రతిపాదన నేపాల్‌కు నచ్చలేదని చెప్పబడుతున్నది.

ఇట్లా ఉభయ దేశాల మధ్యను చిన్నవో పెద్దవో అభిప్రాయ భేదాలు పొడమి, మొత్తం మీద ఒడంబడికే కుదరలేదు. అయితే ఈ సందర్భం నుంచి ఉభయ దేశాల మధ్యను చెలుబడి అవుతున్న ఇతర సంబంధాలను ఉదీసి చూడకూడదు. కలిపి చూడాలి అట్లా చూస్తే ఈ రెండు దేశాల మధ్యను సంబంధాలు అంతి ప్రశస్తంగా లేవని తేలిపోతుంది. అందుకు కారణాలను గురించి భారత ప్రభుత్వం ఎంత రకు ఆలోచించిందో తెలియదు. కాని ఈ రెండు దేశాల మధ్యను సంబంధాలు అస్వస్థ స్థితిలో పడవలసిన అవసరం ఉన్నదని వేరుగా చెప్పవలసిన పని లేదు. నేపాల్‌కు వర్తక వ్యాపారాలు జరగాలంటే, ముఖ్యంగా భారత దేశం మీదుగా జరగవలసి ఉంది. ఆ దేశం భూమిచేత బంధింపబడిన దేశం అవడం వలన ఈ ఏర్పాట్లు అవసరం అవుతున్నాయి. ఈ సందర్భంలో కొత్త ఒప్పందం కుదరకపోయినా పూర్వపు ఏర్పాట్లను తాత్కాలికంగా కొనసాగించడానికి భారత ప్రభుత్వం కల్పించినట్లు చెప్పబడుతున్న సౌకర్యాలను బట్టి, నేపాల్‌ను ఇరుకున పెట్టడం భారత ప్రభుత్వం ఉద్దేశ్యం కాదని స్పష్టంగా తేలిపోతున్నది. కాబట్టే ఇప్పట నేపాల్ కూడా భారత దేశంతో తన సంబంధాల సంగతిని గురించి విశదంగా ఆలోచించుకోవలసి ఉంది. ఈ రెండు దేశాల మధ్య ఒక విధమైన అస్వస్థ సంబంధాలు కొనసాగుతూ ఉండటం ఎవరికీ మంచిది కాదు. ఆ సంబంధాలను స్వస్థపరచుకోవలసిన అవసరం భారత్‌కు ఎంత ఉన్నదో, నేపాల్‌కు కూడా అంతే ఉన్నది. అయినా ఇంతవరకు ఆ సంబంధాలు ఇట్లా అస్వస్థ స్థితిలో ఉండటం జరిగిందంటే, అంతే మేరకు భారత దేశం తన పదేశాంగ విధానం లోని లైఫ ల్యాన్ని గమనించి సరి చేసుకోవలసిన అవసరం కనిపిస్తూ ఉన్నది.

ఏ. బి. రాజు పథకానికి దేశీయాంగశాఖ తిరస్కృతి

తెలంగాణా ప్రాంతీయ అధికారాల దత్తం ఆచరణ సాధ్యంకాదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబరు 3: ప్రాంతీయ సంఘం తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడానికి ఒక నిర్వాహక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న తెలంగాణా నాయకుల వాదం ఆచరణ సాధ్యంకాదని దేశీయాంగశాఖ భావిస్తోంది. ఈ ఏర్పాటు చేయాలని కోరుతూ 250 మంది పార్లమెంటు సభ్యులు సంతకాలు చేసిన వినతిపత్రాన్ని తెలంగాణా నాయకులు ఇటీవల ప్రధాన మంత్రికి సమర్పించారు.

ఈ వినతిపత్రాన్ని దేశీయాంగశాఖ అధికారులు పరిశీలించి, దీనిలో పేర్కొన్న ప్రతిపాదన ఆచరణ సాధ్యంకాదన్న నిర్ణయానికి వచ్చారు.

ఈ నిర్వాహక వ్యవస్థ ఎలా ఏర్పాటు కావాలనే విషయాన్ని యీ పత్రంలో విశదీకరించ లేదు. అయితే ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధమైన అధికారాలను ఇవ్వాలని ఈ వినతిపత్రం భావిస్తోనట్లుగా దేశీయాంగశాఖ అధికారులు ఊహించి, దీనిని పరిశీలించారు. ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధమైన అధికారాలు లేక పోతే యీ సంఘం తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడానికి ఏ పరిపాలనా వ్యవస్థకూ అధికారాలు వుండవు. ఇప్పుడు ఈ సంఘం నిర్ణయాలు సలహా పూర్వకమైనవే గాని వీటిని విధిగా పాటించి తీరాలని లేదు కాని యీ సంఘం అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వం మన్నించగలదని భావిస్తున్నారు. ప్రాంతీయ సంఘం నిర్ణయాలకు ప్రభుత్వం కట్టుబడి వుండాలని నిర్ణయించడంవల్ల ప్రభుత్వానికి చిక్కులు కలుగగలవని దేశీయాంగశాఖ పేర్కొంది. పైగా ప్రాంతీయ సంఘంకన్నా విస్తృత సంస్థ అయిన శాసన సభ అధికారాలను ఆ మేరకు తగ్గించినట్లు కాగలదు.

తెలంగాణా మంత్రులను శాసన సభకు కాక, ప్రాంతీయ సంఘానికి బాధ్యులుగా ఉంచితంగా తేలలేదు.

మంత్రివర్గం రాష్ట్ర శాసన సభకు సమిష్టిగా బాధ్యత వహించవలసి ఉంది దాని యీ నివేదికలోని కొర్కెలను అంగీకరిస్తే, మంత్రివర్గం సరిగా వ్యవహరించ లేని విపరీత పరిస్థితి ఏర్పడగలదని దేశీయాంగశాఖ పేర్కొంది.

పైన వినతిపత్రంలో పేర్కొన్నట్లు యీ నిర్వహణ వ్యవస్థ ఏర్పాటుకు పార్లమెంటు ఆమోదం పొందవలసి వుంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితిలో—ముఖ్యంగా ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధమైన అధికారాలను ఇచ్చే ఎలాంటి ప్రతిపాదననయినా ముఖ్యమంత్రి వ్యతిరేకిస్తున్నప్పుడు—నిర్వహణ వ్యవస్థ ఏర్పాటుపై పార్లమెంటులో ప్రధానమంత్రి బిల్లును ప్రవేశ పెడతారా అనే విషయం అచ్చితంగా తేలలేదు.

భారత రెడ్‌క్రాస్ సొసైటీ 50 వ వార్షికోత్సవం సందర్భంగా విలువడనున్న ప్రత్యేక తపాలా బిళ్ళ.

ప్రధాని పుత్రునికి చిన్నకారు ఫ్యాక్టరీ లైసెన్సు మంజూరు

దినేష్‌సింగ్ మర్మం

న్యూఢిల్లీ, నవంబరు 3: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కుమారుడు సంజయ్ గాంధికి చిన్నకార్ల కర్మాగారం ఏర్పాటుకు లైసెన్సు మంజూరు చేసిన కేంద్ర చర్యకు పరిశ్రమల అభివృద్ధి మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు సమర్థించారు.

పారిశ్రామిక అభివృద్ధిశాఖ పార్లమెంటరీ సంప్రదింపుల సంఘం సమావేశంలో సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ జ్ఞానేశ్వరమిశ్రా చేసిన విమర్శకు కేంద్రమంత్రి సమాధానం చెబుతూ ఇందులో ప్రధాని కొడుకునకు ప్రత్యేకంగా సముఖత చూపినదేమీ లేదని అన్నారు. చిన్నకారు ఉత్పత్తికి ప్రభుత్వానికి అందిన 20 దరఖాస్తులలోను ప్రధాని కొడుకు, యింకొక మునికుడు సంపినవి మాత్రమే ప్రభుత్వ షరతులకు పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు శ్రీ సింగ్ వివరించారు.

—:o:—

11 లక్షల విలువైన గడియారాల స్వాధీనం

బొంబాయిలో

బొంబాయి, నవంబర్ 3: దేశంలోకి అక్రమంగా రవాణా అయిన, 11.75 లక్షల రూపాయల విలువైన పదివేల గడియారాలను రెవెన్యూ గూడచారి డైరెక్టరేట్ అధికారులు నిన్న జూహులోని ఒక నివాసంనుంచి స్వాధీనం చేసుకున్నారు. తడిగా వున్న పెట్టెలో ఈ గడియారాలు వున్నాయి. వీటిని కొద్ది రోజుల క్రిందటనే సముద్ర గర్భంలోనుంచి బయటికి తీసివుండవచ్చునని అధికారులు చెప్పారు.

అరేబియన్ సింధు శాఖలోని దుబాయి నుంచి యీ గడియారాలు వచ్చాయి. ఇంత వరకు అరెస్టులు జరగలేదు.

దినఫలం

నూతన వ్యవహారాలకు: నవంబరు 4 బుధవారం—ఉదయంగం 10.07 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు. 5 గురువారం—ఉదయం గం 8.40 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు: నవంబరు 4 బుధవారం ఉదయం గం 10.07 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది కాదు. (శ్రీవత్సయోగం మంచిది.) 5 గురువారం—ఉదయం గం 8.46 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం సామాన్యం (సౌమ్యయోగం మంచిది.)

ఉద్యమదినము: నవంబరు 4—ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో అప్పుడప్పుడు శ్రమ తగ్గినా, దానికి తగిన ఫలితం లభించగలదు. సాహసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. కాని సాటివారితో మాటపట్టింపులు రావచ్చును. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలంగా ఉంటాయి. సంవత్సరం మధ్యలో చేసే ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

4 11 197 బుధవారం

శక సం. 1892 కార్తీక మాసం 13

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. సంతోష పరమైన వార్తలను వింటారు. భరణీనక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

వృషభం

కొన్ని వ్యవహారాల్లో ప్రయోజనమేమీ కలగకపోగా నిరాశకు గురికాగలరు. ఉద్యోగంలో ఎవరిని విశ్వసించి నమ్మడం తగదు. ఆందోళన కలుగుతుంది. మృగశిరానక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగా ఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందగలదు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. పునర్వసునక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

కొన్ని వ్యవహారాల్లో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఆరుద్రా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

సింహం

వృత్తిలో మాతనావకాశాలు లభిస్తాయి. సదవకాశములో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సంతానానికి విద్యావిషయంలో సౌలు లభిస్తాయి. పుష్యానక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కన్య

ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మెగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి. చిత్తానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. కొన్ని వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్వాతీనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

వృశ్చికం

కొన్ని వ్యవహారాల్లో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. పూర్వాభాద్రా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

ధనుస్సు

ఇప్పుడు మీరు జరిపే వ్యవహారం వల్ల ముమ్మందు కూడా ఉపయోగం ఉంటుంది. వ్యాపారంలో అదాయం పెరుగుతుంది. విలువైన వస్తువులు కొంటారు. పూర్వాషాఢ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం

ఈ దినం మీరు ప్రయోజనంలేని ప్రయాణం చేయవలసి వస్తుంది. అధిక వ్యయం జరుగుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి. ధనిష్ఠానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగా ఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందగలదు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. పూర్వాభాద్రా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం

మీ కంటే పెద్దవారు కూడా కొన్ని వ్యవహారాల్లో మీ సహకారాన్ని కోరవలసివస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి. ఉత్తరాభాద్రా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

సమితిలో చైనాకు సభ్యత్వం

16 దేశాలచే తీర్మానం ప్రతిపాదన

న్యూయార్క్, నవంబరు 3: ఐక్యరాజ్య సమితి నుంచి తైవాన్‌ను బహిష్కరించి, కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వ మివ్వాలని కోరుతూ చైనాను బలపరుస్తున్న 16 దేశాలు సర్వ ప్రతినిధి సభలో నిన్న ఒక తీర్మానం ప్రతిపాదించాయి.

చైనా సభ్యత్వం సమస్యపై ఈనెల 12వ తేదీన చర్చ జరుగుతుంది.

చైనా సభ్యత్వాన్ని కోరే తీర్మానాన్ని అల్జీరియా ప్రతినిధి మహమ్మద్ యాజిద్ ప్రతిపాదించారు.

ఈ తీర్మానంపై అల్బేనియా, అల్జీరియా క్యూబా, గినీ, ఇరాక్, మాలి, మారిటానియా, పాకిస్తాన్, కాంగో, (బ్రజవిల్), టాంజానియా, రుమేనియా, సూడాన్, సిరియా, ఎమెన్ దక్షిణ ఎమెన్, జాంబియాలు సంతకం చేశాయి.

జోండ్-7

బొంబాయి చేరిక

మాస్కో, నవంబరు 3: చంద్రమండలాన్ని పరిశోధించి వచ్చిన రష్యన్ జోండ్—8 అంతరిక్ష నౌక ఒక నౌకలో నేడు బొంబాయికి చేరుకుంటుంది. బొంబాయిలో దీన్ని ఒక విమానంలో ఎక్కించి రష్యాకు తీసుకు వస్తారని టాస్ వార్తా సంస్థ నిన్న ప్రకటించింది.

మంత్రి పదవులు

(ఏ. జి. తిరువాయి)

కన్నా హెచ్చుఉన్నది గనుక ఆంధ్రప్రాంతం ముస్లింకు ఒకరికి ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరిక వ్యక్తం చేయబడుతూ వస్తోంది. అందులోనూ రాయలసీమలో ముస్లింల సంఖ్య కొంతహెచ్చు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచి మంత్రివర్గంలో తెలంగాణా వారే ముస్లింల ప్రతినిధిగా ఇప్పటి వరకు ఉంటూ వస్తున్నారు. అక్కడికి వారికి కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలనడం సమంజసంగా వున్నదని కొందరు అంటున్నారు. కడపజిల్లాకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం కూడా లేదు. అందువల్ల కడప జిల్లా నుంచి శాసన సభ్యుడైన శ్రీ రహంతుల్లాకు మంత్రి పదవి లభిస్తే అశ్చర్యం లేదు.

అలాగే అల్పసంఖ్యాకులైన కొండ జాతులకు ఇప్పుడు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదు. కొండజాతి వారికొకరికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం రావచ్చు. అందులో కూడా పట్టభద్రులైన వారికే అదిసాధ్యం కావచ్చు.

ఇదియేగాక మహిళలకు ప్రాతినిధ్యంతప్పక్కువ అని ఆందోళనఉన్నది. మరొక మహిళ మంత్రి వర్గంలోనికి వస్తే విశేషం లేదు. అలాగే అల్ప సంఖ్యాక వర్గాలకు, ఇతరమైన రాజకీయ సర్దుబాట్లకోసం మరో ఇద్దరికి ఆంధ్ర ప్రాంతంవారికి అవకాశం రావచ్చు. రెండు హారాలవరకు ఇంకా వ్యవధిఉన్నది. కనుకముఖ్యమంత్రి పరిస్థితులనుబట్టి ఆలోచనలురూపొందించుకునే అవకాశం ఉన్నది.

గోదాములలోని ధాన్యంపై బ్యాంకుల నుంచి అప్పులు

విజయవాడ రైతు మహాసభ అభ్యర్థన

విజయవాడ, నవంబర్ 3:

రైతులవద్ద గోదాములలో నిల్వ ధాన్యంమీద ఋణాలు యిచ్చే పూర్వపు ధానాన్ని తిరిగి ఏవేశపెట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ రోజు ఇక్కడ జరిగిన కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల రైతుమహాసభ తీర్మానించింది.

బ్యాంకులు జాతీయం చేసిన అనంతరం వ్యవసాయ ఖర్చులకు లగినంతగా పరపతి లభించగలదనే ఆశ ఇప్పుడు నిరాశ అయిందని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

భూమి వున్న ప్రతి రైతుకు సగటుపంట రాబడిని బట్టి పరపతి సౌకర్యం కలిగించగల అందుకు లగినంతగా గ్రామీణసహకార సంస్థలకు ఆర్థిక సహాయం చేయవలసిందిగా రిజర్వు బ్యాంకును ఆంగీకరింపచేయవలసిందిగా ప్రభుత్వాన్ని ఈ మహాసభ కోరింది. రైతుల దృష్టి వాణిజ్య పంటల వైపు మళ్లించేందుకు ప్రభుత్వం ఒక ప్రత్యేక పథకం అమలు చేయాలని మెట్ట పల్లపు సాగు ప్రత్తి, పొగాకు, పసుపు, వేరు సెనగ, పూనెంబంలకు సుదత్త ధర, ఎగుమతుల ప్రోత్సాహం కలుగచేయవలసిందిగా మరో తీర్మానంలో కోరారు.

వేరుసెనగ ధర అదుపు చేయటం వల్ల వనస్పతి ఫ్యాక్టరీ పెట్టుబడిదారులకు మాత్రమే లాభం కలిగిందని అందువల్ల రైతుకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని మరో తీర్మానంలో కోరారు.

పారిశ్రామిక వస్తువులకు గిట్టుబాటు ధర నిర్ణయించటానికి ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసిందని ఉత్పత్తికి సాధనాలైన అనేక అంశాలను పరిశీలించిందని టారిఫ్ బోర్డు నియామకం కూడా జరిగిందని, కాని ఇంతవరకు వ్యవసాయ ఉత్పత్తికి గిట్టుబాటు ధర నిర్ణయించటానికి ఏ మాత్రం ప్రయత్నం జరగనందుకు ఈ మహాసభ విచారం ప్రకటించింది.

భూమిఖరీదు, కూలీరేటు పెరగటం, వ్యవసాయానికి పశువుల ధర, యంత్రాలధర పెరగటం, పరపతి సౌకర్యం లోపించటం, హెచ్చు వడ్డీకి ప్రయివేటు వ్యక్తులవద్ద ఋణం చేయవలసిన అవసరం ఏర్పడటం వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర నిర్ణయించటానికి అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని ఈ మహాసభ కోరింది.

సాలిన 150 కోట్ల రూపాయల ఎక్సైజ్ సుంకం, 30 కోట్ల రూపాయల విదేశీమారకం సంపాదించి పెట్టుతున్న పొగాకు ఉత్పత్తిదారులు ఎప్పుడూ పెట్టుబడిదారుల దయాదాక్షిణ్యంమీదనే ఆధార పడాల్సివస్తోందని అందువల్ల పొగాకుపంట, వ్యాపారానికి చట్టబద్ధమైన అఖిలభారత పొగాకు బోర్డును నెలకొల్పవలసిందిగా కోరుతూ మహాసభ మరో తీర్మానం చేసింది. పొగాకు ఎగుమతి వ్యాపారాన్ని జాతీయం చేయవలసిందిగా కూడా కోరుతూ మహాసభ తీర్మానించింది.

రైతులవద్ద ధాన్యం కొనుగోలు ధరపై ఆహార కార్పొరేషన్‌వారు పరిపాలనాఖర్చు క్రింద క్వింటాలుకు 18 రూపాయలు చేర్చుతున్నారని అందువల్ల వినియోగదారులకు ఎక్కువ ధరకు బియ్యం అమ్మాల్సి వస్తోందని కాబట్టి బియ్యం అమ్మే ధరలో ఆహార కార్పొరేషన్‌వారి పరిపాలన ఖర్చు మినహాయించవలసిందిగా కోరుతూ మరో తీర్మానం చేశారు.

చెరుకుధర టన్నుకు 100 రూపాయలు ఇవ్వాలని కోరుతూ మరో తీర్మానం చేశారు. రష్యా, తూర్పు జర్మని దేశాలనుండి వ్యవసాయ అవసరాలకుగాను దిగుమతి చేసిన ట్రాక్టర్లు మంచివికావు కాబట్టి వాటిని వాపసు తీసుకుని మంచివి సప్లయి చేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం చేశారు.

ఆహార పదార్థాల విషయంలో దేశంఅంతా ఒకే మండలం చేయటంవల్ల ధరలు విపరీతంగా పెరిగిపోతాయని కలిగిన సందేహం అనుభవంలోని వృత్తి అయిపోయిందని ఈవిధంగా గోధుమ ఉత్పత్తిలో పంజాబు రైతులకు కలిగిన లాభాన్ని పరిపంటలో ఆంధ్ర రైతులకు కూడా కల్పించటానికి వీలుగా ఆంధ్ర అంతా ఒకే మండలం చేయాలని కృష్ణా, పశ్చిమ గోదావరి మండలాన్నిరద్దుచేసి, రాష్ట్రం లోను, రాష్ట్రం బయట కూడా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకొనే పరిస్థితి కల్పించాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

ప్రస్తుతం కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల మండలాన్నికి అవసరాలకు ఎగుమతులు నిర్వహించటానికి నిర్ణయించిన 8 రూపాయల రుసుంలో పార్టీ విధికి రు 4—50 వసూలు చేయటం జరిగిందని దీని విషయం న్యాయవిచారణ చేయవలసిందిగా రాష్ట్ర కాంగ్రెసు చేసిన తీర్మానాన్ని యీ మహా సభ ఆమోదించింది.

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పెండెకంటి వెంకటయ్య బృందం అధ్యక్షతన సమావేశమైన యీ రైతు మహా సభకు శ్రీ నీలం సంజీవ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

రైతుల యిబ్బందులను, సూచనలను విని మహాసభ తీర్మానాలు చేస్తుందని సభాధ్యక్షులు ప్రకటించారు.

రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీప్రగడ కోటయ్య ముసాయిదా తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాలను అమలు పరచేందుకు తగిన కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెసు రూపొందించగలదని ఆయన తెలియ చేశారు.

శ్రీ నీలంసంజీవరెడ్డి తమ ప్రసంగంలో యీ మహా సభకు రెండు జిల్లాలకు సంబంధించే కాబట్టి ప్రాథమిక సమావేశమే అని ప్రస్తుతం ప్రధానంగా రైతులకు అందోళన కలిగిస్తున్న సమస్యలను చర్చించి తగిన తీర్మానాలు చేయటం మాత్రమే యీ సమావేశ లక్ష్యం అని వివరించారు.

రైతుసమస్యలను కూలంకషంగా చర్చించటానికి విశాల ప్రాతిపదికపైన ఒక విస్తృత మహాసభను ఏర్పాటు చేసుకుందాం అన్నారు. మొట్ట మొదట యీ యిబ్బందులను తీర్చటానికి ప్రభుత్వానికి విన్నవిద్దామని తరువాత అవసరమైతే ఉద్యమం సాగిద్దాం అని విశదం చేశారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు డా: టి.వి.ఎస్. చలపతిరావు స్వాగతం పలికి రైతుల సమస్యల మీద ఒక వాహ్యోద్యమం నడపవలసిన అవసరం వుందని అవసరమైతే సత్యాగ్రహం కూడా ప్రారంభించాల్సి రావచ్చునన్నారు.

శ్రీయుతులు కారంపూడి గోపాలకృష్ణయ్య (గొల్లపూడి), తుమ్మల సత్యనారాయణమూర్తి (భీమవరం), తమ్మాబత్తుల లక్ష్మీనరసయ్య, చక్కా వెంకట సుబ్బారావు, ఎ. సాంబిరెడ్డి, గురుమూర్తి, ఉప్పులూరి మల్లికార్జున శర్మ ప్రసంగించారు.

పారిశ్రామికవేత్తలకు సంఘీభావం

న్యూఢిల్లీ, నవంబరు 3: పారిశ్రామికవేత్తలకు సంఘీభావం ప్రకటిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం ఈ నెల 12 వ తేదీన ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పారిశ్రామికవేత్తలు తమ సమస్యలను ఆర్థిక మంత్రి ముందు ఉంచుతారు.

మాజీ సంస్థానాధీశుల హక్కులు

కోర్టు విచారణకు తగినవి కావు

సుప్రీం కోర్టులో అటార్నీ జనరల్ నీరేన్ డే వాదం

న్యూఢిల్లీ, నవంబరు 3 భారత ప్రభుత్వానికీ, మాజీ సంస్థానాధీశులకు మధ్య జరిగిన ఒప్పందాలు ప్రభుత్వచరంగా జరిగిన చర్యలనీ, రాజకీయ సంబంధమైన వ్యవహారం అనీ కనుక వాటిపై కోర్టు విచారణ జరిగే అవకాశం లేదనీ అటార్నీ జనరల్ శ్రీ నీరేన్‌డే నిన్న సుప్రీంకోర్టులో వాదించారు.

కొందరు మాజీ సంస్థానాధీశులు దాఖలు చేసిన రిట్ పిటిషన్ లు వేరు దగినవి కావు అని తమ వాదనను శ్రీ డే కొనసాగిస్తూ, ఒప్పందాలు రాజకీయ పరంగా అధికారిక ముద్ర లభించింది గాని చట్ట సంబంధంగా కాదు అని పేర్కొన్నారు.

అట్టి ఒప్పందాల వలన ఏర్పడే హక్కులు, కర్తవ్యాలు కోర్టు ద్వారా అమలు చేయబడుతున్నవి అని ఆయన స్పష్టీకరించారు.

సంస్థానాల ఏకీకరణ అప్పటి రాజకీయ పరిస్థితులు ఒత్తిడుల ఫలిత. అని పేర్కొని ఆ సందర్భంలో ఒప్పందాల నుంచి, భారత సంస్థానాలపై శ్వేతపత్రం నుంచి శ్రీ డే ఆనేక అంశాలను చదివి వినిపించారు,

రాజభరణాలు, మొదలు నుంచీ వుంటున్న హక్కు అని పిటిషనర్‌లు చేసిన వాదం సరి కాదు అని ఆయన అన్నారు.

భారత ప్రభుత్వ చట్టం క్రింద సంస్థానాధీశులకు పోయి ఏదీ పొందుపరచబడలేదు అని కూడా ఆయన పేర్కొన్నారు.

అప్పటి అధివేత ప్రతిపత్తిగల భారత ప్రభుత్వం (డొమినియన్‌ఆఫ్ ఇండియా) ఇచ్చిన హామీ, "మేము మీకు అండగా వుంటాము" అనే దోరణిలోనిదే కాని, రాజ్యాంగబద్ధమైనదికాదు అని న్యాయమూర్తి అడిగిన ప్రశ్నకు జవాబుగా శ్రీ డే చెప్పారు.

సంస్థాన అధిపత్యానికీ, రాజభరణాలకు, ప్రత్యేక హక్కులకు సంబంధించి రాజ్యాంగంలో పొందుపరచబడిన అంశాలు, ప్రభుత్వ చర్యకు గుర్

లైసెన్సింగ్ విధానం అమలు తీరు

జె. ఆర్. డి. తాతా ప్రభృతుల విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 3:

ప్రభుత్వ లైసెన్సింగ్ విధానం ఇతర ఆర్థిక విధానాల అమలు తీరుపట్ల ప్రముఖ పారిశ్రామికవేత్తలు శ్రీ జె ఆర్. డి. తాతా, శ్రీ డి. సి. కోఠారి, శ్రీ కె.కె మహేంద్రలు నేడు తీవ్రంగా విమర్శించారు.

పారిశ్రామిక కేంద్ర సంఘ మండలి వర్షలోపాలు పార్లాంటూ, పారిశ్రామికోత్పత్తి పెరుగుదల, కొత్త పెట్టుబడులు, విదేశీ పెట్టుబడులు అధికంగా లభించేందుకు దోహదం చేయని పరిస్థితి ఇప్పుడు నెలకొని వున్నదన్నారు.

ప్రభుత్వ, ప్రయివేటు రంగాల పరిశ్రమల సమన్వయంగా అభివృద్ధి చెందవలసిన అవసరకతను గురించి కూడా వారు పేర్కొన్నారు. దీనిలో విభజన జరిగితే పారిశ్రామిక ప్రగతి ప్రయోజనం దెబ్బతింటుందని వారు హెచ్చరించారు.

ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేసిన పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ దినేష్ సింగ్ మాట్లాడుతూ, విదేశాలలో పంపుక్త పరిశ్రమల విషయం పరిశీలనకు తమ మంత్రిత్వశాఖలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలన్న తన నిర్ణయాన్ని ప్రకటించారు.

ఎగుమతుల అభివృద్ధి దృష్టిలోనే కాక, దేశంలో పారిశ్రామికాభివృద్ధిని పెంపొందించే విధంగా కూడా ఈ సంయుక్త పరిశ్రమలు వినియోగ పడేటట్టు విభాగం పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

ఈ విభాగం ఆకర్షవంతమైన పథకాలకు సంబంధించిన వివరాలను సమాచారాన్ని సేకరించి, ధనవంతులైన పారిశ్రామికులకు తగు సహాయం చేయగలదని ఆయన చెప్పారు.

పరిశ్రమలకు లైసెన్సులు

దినేష్‌సింగ్ హామీ

న్యూఢిల్లీ, నవంబరు 3: పరిశ్రమల స్థాపనకోసం పెట్టుకున్న దరఖాస్తులమూడు మాసాల లోపలే పరిశీలించబడగలవని పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు తెలిపారు. ఇప్పుడు ప్రస్తుత సంవత్సరంలో పారిశ్రామిక ప్రగతిని తీవ్రం చేయడంలో సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

పారిశ్రామిక కేంద్ర సలహా సంఘం 22వ సమావేశానికి ఆయన ప్రారంభోత్సవంచేస్తూ పరిశ్రమల తక్షణాభివృద్ధి అవకాశాలు చాలా బాగా వున్నవని అన్నారు.

లైసెన్సులకోసం పెట్టుకున్న దరఖాస్తులన్నీ క్షుణ్ణంగా పరిశీలించడం, మినహాయింపు కలిగించి పెంపుదలతోటు పెట్టుబడి పార్టీ అనుకూలంగా వున్నదని, పరిస్థితి మెరుగుగా అభివృద్ధి అవుతున్నదని, దిగుమతులను సులభం చేయడం ద్వారా ముడిసరుకు కొరతను తీర్చడం జరుగుతుందని ఈ విధంగారామన్న మార్పులలో పారిశ్రామిక ప్రగతికి విశేష అవకాశాలు కల్పించబడినవని ఆయన అన్నారు.

ప్రస్తుత సంవత్సరంలో 7నుంచి 8 శాతం పెరుగుదల రేటు సాధించడానికి ప్రభుత్వ, ప్రయివేటు రంగాలు, సహకారంగా పనియత్నాలు కృషి చేయాలని శ్రీ దినేష్‌సింగ్ అన్నారు. 1970 మొదటిభాగంలో పెరుగుదల రేటు 5 శాతం వున్నది.

పరిశీలించిన పారిశ్రామిక లైసెన్సింగ్ సమస్యల్ని గురించి ఆయన వివరిస్తూ, పారిశ్రామిక, వాణిజ్య రంగంలో ప్యూడలిజం వ్యవస్థలను నిర్మూలించి, సత్వర ఆర్థిక ప్రగతికి దోహదంచేసే విధానాన్ని మనం రూపొందించాలన్నారు

పరిశ్రమలో కుటుంబ వర్గాలను కట్టివేయడానికి దోహదం చేసే కొత్త విధానం రూపొందించాలని ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన అన్నారు.

అభివృద్ధి రేటును పెంపొందించడం లైసెన్సింగ్ విధానం ప్రధమ లక్ష్యమని ఆయన చెప్పారు

పారిశ్రామిక ప్రగతికి అవరోధంగా వున్న ముడి సరుకు కొరతను గురించి ఆయన ప్రస్తావిస్తూ ప్రాధాన్యతల ప్రకారం ఉక్కు, సిమెంటు ముడిసరుకు అభ్యర్థనలు తగు పర్యలు తీసుకొనబడినవని తెలిపారు.

విదేశ రకాల పరిశ్రమల అవసరాలు తీర్చేందుకు దేశీయ పప్పులులో కొరతమేరకు పెట్టుబడిగుమతికి అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు.

ఎగుమతి రంగాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఇటీవలి మాసాలలో ఎగుమతులు ఆశించినంతగానేలేవని చెప్పారు. ఎగుమతులు సంతృప్తికరంగా పుంజుకునే ముడి సరుకుల దిగుమతికి సడలింపు విధానం అవలంబించడం సమర్థనీయం కాగలదన్నారు.

—:o:—

కర్నూలు జిల్లాలో జాతీయ పొదుపు ఉద్యమం

కర్నూలు, నవంబరు 3: జాతీయ పొదుపు పక్షోత్సవాలు జిల్లా పరిషత్ హాలులో ప్రారంభమయినాయి. విద్యార్థులు, ప్రజలు పొదుపు దృక్పథాన్ని అలవర్చుకోవాలని రామకృష్ణారెడ్డి భీమేశ్వరరెడ్డిలు కోరారు.

చిన్నతరహా పొదుపు ఉద్యమంలో కర్నూలు జిల్లాలో వర్తమాన సంవత్సరానికి 30 లక్షల రూపాయలు లక్ష్యంగా ఉందని జిల్లా ఆర్థిక సలహాదారు శ్రీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రస్తుతం లక్ష మంది డిపాజిటర్లు ఉన్నారన్నారు. వచ్చే వారంనుంచి గట్టి కృషి జరుగుతుందన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ దొరస్వామిరెడ్డి, పీల్డుపబ్లిసిటీ అధికారి శ్రీ సుబ్బారావులు ప్రసంగించారు. (స్వ.వి.)

6 నుంచి రాష్ట్రంలో ఎయిడెడ్ కాలేజీల సిబ్బంది సమ్మె

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, నవంబర్ 3: రాష్ట్రంలోని ఎయిడెడ్ అనుబంధ కళాశాల ఉపాధ్యాయేతర సిబ్బంది తమ జీతాలవిషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నవంబరు 6 నుంచి సమ్మె ప్రారంభిస్తున్నారు.

ఆందోళనా కార్యక్రమాన్ని రూపొందించడానికి గాను ఉపాధ్యాయేతర సిబ్బంది సర్వ సభ్య సమావేశం నవంబర్ 4 న సాయంత్రం 4 గంటలకు న్యూసైన్స్ కాలేజీలో జరుగుతుంది. పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. వెంకటస్వామి ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఎయిడెడ్ అనుబంధ కళాశాల ఉద్యోగుల సంఘం సంయుక్త కార్యాచరణ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్‌కిన్లాకర్ ఒక ప్రకటన చేస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవలంబిస్తున్న జాప్యపు ఎత్తుగడల కారణంగా రాష్ట్రమంతటిలోని ఎయిడెడ్, అనుబంధ కళాశాల ఉపాధ్యాయేతర సిబ్బంది సమ్మె ప్రారంభించక తప్పలేదని తెలిపారు.

గుమాస్తాలు, యితర రకాల ఉద్యోగుల వేతనాలను సవరిస్తూ 1969 జూన్ 13 న ప్రభుత్వం ప్రకటించి, ప్రభుత్వ శాఖలలోను, ఎయిడెడ్ స్కూళ్లు యితర సంస్థలలోను వాటిని అమలు పర్చినప్పటికీ పైవేటు అనుబంధ కళాశాలల ఉద్యోగులకు ఈ ప్రయోజనం నిరాకరించబడిందని, ఆయన విమర్శించారు.

—:o:—

కర్నూలు జిల్లా అభివృద్ధి కేంద్రంచే రు 2 కోట్లు మంజూరు

కర్నూలు, నవంబరు 3: వర్తమాన ఆర్థిక సంవత్సరం నుంచి నాలుగు సంవత్సరాలలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల క్రింద కర్నూలుజిల్లాకు రెండు కోట్ల రూపాయలు కేంద్రం కేటాయించింది.

గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ సప్లయికి కమ్యూనికేషన్లు వగైరాలకు ఒక కోటి రూపాయలు కూడా కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టరు శ్రీ జయభారతరెడ్డి పేర్కొన్నారు.

కార్మికులకు పనిపాటలు కల్పించే అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం యివ్వడం జరిగిందన్నారు. రోటరీక్లబ్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. వివిధ ప్రాంతాలలో గల అవకాశాల పరిశీలన జరుగుతున్నదన్నారు.

అక్టోబర్ 31వ తేదీం లాల్ ఖిల్లాలో జరిగిన సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జయంత్యుత్సవానికి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అధ్యక్షత వహించారు

10 వ్యాగన్ బియ్యం అక్రమ రవాణా

మహారాష్ట్రకు ఎగుమతి అవుతుండగా హైదరాబాద్‌లో పట్టివేత

హైదరాబాద్, నవంబరు 3:

మహారాష్ట్రలోని వివిధ కేంద్రాలకు అక్రమంగా రవాణా చేస్తున్న పది వ్యాగనుల మేలు రకం బియ్యాన్ని రైల్వే పోలీసులు నిన్న సాయంత్రం ముట్టడి చ్యాధీనపరచుకున్నారు.

ఈ బియ్యం నూకలుగాను, రంగు కగి వదిగాను, దెబ్బతిన్నదిగాను పేర్కొనబడుతూ అక్రమ రవాణా జరుపుతున్నారు. బియ్యం ఖరీదు రెండున్నర లక్షల రూపాయలు ఉంటుంది.

భోపాల్‌లో వర్తకులు ఈ బియ్యాన్ని వ్యాగనులకు నింపారు. మహారాష్ట్రంలోని పూర్ణా అహమ్మద్‌నగర్ తదితర పట్టణాలకు ఎగుమతి చేయుయత్నించారు.

సికిందరాబాదు బొంబాయిల మధ్య రైళ్ళలో చిన్న స్టేషనులలో ప్రయాణికుల నుంచి ట్రాన్సిస్టర్లు, చేతి గడియారాలు వంటివి దోచుకుంటున్న ముఠాను పట్టివేయడం జరిగిందని రైల్వే పోలీసు వర్గాల వారు నేడు పేర్కొన్నారు.

ఆ ముఠాలోనివారు తీరసొన్న వంగలవారు దాదాపు నూర్గురుమందివరకు ఉంటారు. వారు అసలు ఖరీదీయులు. చిన్న స్టేషనుల పక్కన గుడిసెలు వేసుకుని ప్రయాణికుల ఆకర్షించడానికి జూదం ఆడుతూ ఉంటారు. తెలివి తేటలతో ప్రయాణికుల విలువగల వస్తువుల అపహరిస్తారు. వారివుంచి వేలాది రూపాయల విలువగలిగిన గడియారాలు, ట్రాన్సిస్టర్లు మొదలయినవి స్వాధీనం పరుచుకున్నట్లు రైల్వే పోలీసు వర్గాలవారు పేర్కొంటున్నారు.

సికింద్రాబాద్ రైల్వే డి. ఎస్. పి. శ్రీ నయీద్ మొయిముద్దీన్ ప్రత్యక్ష పర్యవేక్షణలో దర్యాప్తు సాగుతున్నది.

నేపాల్ భారత్ చర్చలు

ఈ నెలలో ముగింపు: ఉభయదేశాల అంగీకారం

న్యూఢిల్లీ, నవంబరు 3: నేపాల్, భారత దేశాల మధ్య రవాణా వాణిజ్యాలపై ప్రస్తుతం సాగుతున్న సంప్రతింపులు ఈనెలలోముగించి వేయాలని ఉభయ ప్రభుత్వాలు అంగీకరించినట్లు నేడిక్కడ అధికార పూర్వకంగా తెలియజేయబడింది.

అంతవరకు ప్రస్తుతం గల రవాణా, వాణిజ్య ఏర్పాట్లు కొనసాగుతాయి.

దుకాణాల గుమాస్తాలకు ప్రావిడెంటు నిధి

వరంగల్లు వస్త్ర వ్యాపారుల గుమాస్తా సంఘం అభ్యర్థన

వరంగల్లు, నవంబరు 3: ప్రావిడెంటు ఫండు పథకాన్ని దుకాణాలలో పనిచేసే గుమాస్తాలకు కూడా అమలు పరచవలసిందిగా కోరుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి ఇక్కడకు విచ్చేసినపుడు వరంగల్లు బట్టల వర్తక గుమాస్తాల సంఘం వారు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

గుమాస్తాలకు కరవుభత్యం ఇప్పించే విషయాన్ని ప్రభుత్వం చేబూనాలని అందువినిపిత్తం చట్ట రీత్యా రక్షణలు కల్పించాలని కోరారు. గుమాస్తాలకు కనీస వేతనం నిర్ణయించి అమలుపరచవలసిందిగా కోరారు.

గుమాస్తాలకు గృహవసతికోసం కాలనీలు ఏర్పాటు చేయాలని, పనిచేయువేళలు నిర్ణయించాలని, ఇ. ఎస్. ఐ. పథకాన్ని విస్తరింపచేయాలని కోరారు.

సమితి సభ్యత్వానికి భూటాన్ యత్నం

న్యూయార్క్, నవంబరు 3: వచ్చేడాదిలో ఆర్థికరాజ్య సమితిలో తన చేరికపై సభ్యత్వం ఇవ్వాలని కోరుతూ భూటాన్ ప్రతినిధివర్గం సమితి వద్ద లలో ప్రచారం చేసుకుంటున్నది.

త్రివేంద్రం, నవంబరు 3: త్రివేంద్రం మునిసిపల్ కార్పొరేషన్ మేయరుగా కొత్త కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎ. కుంజిరామన్ నేడు ఎన్నికైనారు.

బాలీ సేషన్ పై యువకుల దాడి

కలకత్తా, నవంబర్ 3: ఇనుప కడ్డీలు, యితర ఆయుధాలు ధరించిన యువకుల గుంపు నేడు, హావ్‌రాలు పోలీసు కిలోమీటర్ల దూరంలో గల బాలీ స్టేషన్‌లో స్టేషన్‌మాస్టర్ గదిపై దాడి చేసి, పోలీసులను భయంకరం చేసి, కొన్ని పత్రాలను తగులబెట్టారు.

ఈ దుండగులు, షియోరాపులీ -హావ్‌రా స్థానిక రైలు మోటర్‌మాన్‌ను బయటికి లాగి చేసి, అతను ప్రయాణించే పెట్టెపై పెట్రోలు పోసి తగులబెట్టారని, పోలీసు అదనపు సూపరింటెండెంట్ తెలిపారు. ప్రయాణికులు, స్థానిక రైల్వే సిబ్బంది మంటలను ఆర్పారు.

బాలీ ప్రాంతంలో నిన్న జరిగిన ఒక సంఘటన వర్ణనసాధనంగా నేటి యీ సంఘటనలు జరిగాయని అదనపు సూపరింటెండెంట్ తెలిపారు. నిన్న జరిగిన సంఘటనలో పోలీసు కాల్పుల ఫలితం యిద్దరు మరణించారు. అయిదుగురు గాయపడ్డారు. దుండగులు విసిరిన వాటు బాంబులవల్ల పెక్కు మంది పోలీసులు గాయపడ్డారు. వారిలో ఒక పోలీసు నేడు మరణించడం జరిగింది.

రాజీకి బీహార్ తిరుగుబాటుదార్ల వైముఖ్యం

పాట్నా, నవంబర్ 3: బీహార్ ముఖ్యమంత్రి శ్రీ దరోగాప్రసాద్‌రాయ్ నేడు ఢిల్లీనుండి యిక్కడికి తిరిగి వచ్చారు.

పార్టీలోని అసంతృప్తి వర్గాల కోర్కెల విషయంలో ముఖ్యమంత్రి వెంటనే పరిశీలన జరుపగలరని ముఖ్యమంత్రి సన్నిహితవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇది యిలా వుండగా పార్టీ నాయకత్వంలో మార్పురావాలని కోరుతున్న కొత్త కాంగ్రెసు తిరుగుబాటుదారులు యీ అంశంపై తాము రాజీ పడబోమని ప్రకటించి అగ్ర నాయకులతో చర్చలకై ఢిల్లీకి బయలుదేరారు.

మంగళూరు మెయిల్ డ్రయివర్ అరెస్టు

మద్రాసు, నవంబరు3: మొన్న శనివారం పెరంబూర్‌లో జరిగిన రైలు ప్రమాదం సందర్భంగా మంగళూరు మెయిల్ డ్రయివర్ చిన్నప్పన్‌ను పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం.

ఈ రైలు ప్రమాదంలో 16 మంది మరణించారు.85 మంది గాయపడ్డారు.

—:o:—

వెంకటకృష్ణయ్య నాయుడు మృతికి శ్రీ లచ్చన్న సంతాపం

విశాఖపట్నం, నవంబరు 3: రాష్ట్ర స్వతంత్ర పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ పి. వెంకట కృష్ణయ్యనాయుడు మరణవార్త తనకు దిగ్భ్రాంతిని కలిగించిందని రాష్ట్ర పార్టీ ఆధ్యక్షులు శాసన సభ్యులు శ్రీ జి. లచ్చన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన మృతి ఆంధ్రప్రజలకు, స్వతంత్ర పార్టీకి తీరని నష్టమన్నారు.

వారి కుటుంబ సభ్యులకు శ్రీ లచ్చన్న తమ సానుభూతిని వ్యక్తపరచారు.

బి. కె. డి. మహాసభల తేదీ మార్పు

న్యూఢిల్లీ, నవంబరు 3: భారతీయ క్రాంతిదళ్ జాతీయ మహాసభ నవంబర్ 27 నుంచి 29 వరకు కాకుండా డిసెంబర్ 18 నుంచి 20 వరకు హర్యానాలోని రోహ్‌తక్‌లో జరుగుతుందని నేడిక్కడ ప్రకటించారు.

మహాసభ తేదీలు మార్చడానికి గల కారణాలను వివరించలేదు.

తప్పించుకుపారిపోయే దర్జా - దొంగ పట్టుబడ్డాడు

పట్నాలో ప్రస్తుతం ఇంటి తరం జరిపిన పర్యటనలో దొంగయొక్క సాహసకృత్యాలు గత అదివారం పొద్దుపోతుంటే ఆకస్మికంగా బయటపడినవి. అనుమానాస్పద స్థితిలున్న ఒక బజారులో ఒక పిలవని పేరిలో నున్న నేత నుంచి లాగుకొని నీటి పాలున పరుగులుతీశాడు. కాని తగులు తప్పకుండగా కాదు. ఆమె వెంటనున్న భర్త ఆమె స్మృత్తు సంభవిస్తుంటే లక్షణం వాలా తెలిసిగా వానిని వెంబడించడంలేదు అందుకు బదులుగా తన ఎర్రస్టెల్లా బ్యాటరీ వెలుగును పారిపోవుచున్న ఆ దొంగమీద వేశాడు.తన ఎర్రస్టెల్లా బ్యాటరీయొక్క శక్తివంతమైన కిరణము వల్ల పట్టపగలు వెలుగువంటి ఆ కాంతిలో స్పష్టంగా కనిపించుచున్న ఆ దొంగ యొక్క శరీరాంగ సౌష్ఠవం ముఖ లక్షణములు గుర్తించుటకు ఈ పని ఉపకరించింది. పోలీసులు ఆమె భర్త వర్ణించిన పోలిక లక్షణముల సహాయముతో ఆ రాత్రియే నేరస్థుని పట్టుకొనగలిగిరి. పత్రికా రిపోర్టర్లు ఆమె భర్తను ఆడుగగా ఆయన సవినయంగా ఇట్లు సమాధానం చెప్పెడు. సంపూర్ణ శక్తిభరితమైన ఎర్రస్టెల్లా బ్యాటరీలు అమర్చబడిన తన దృఢమయిన ఎర్రస్టెల్లా టార్చి దగ్గరుండకపోతే మాత్రం నిశ్చయముగా కరంగా కేవలం ఆనపోయుడనై పోయేవాడను అన్నాడు. ఆ T 5

EDUCATIONAL

Account Test (Andhra Pradesh) Hor Special Departmental Tests Summaries & Previous Years Question & Answers Available. Prospectus Free. Apply to Account Test Institute Egmore Madras-8

ఆంధ్రరాష్ట్రము వెలూరు, ముద్రాసు ప్రజల పిలుపు ననుసరించి రాక!

మీ జబ్బుల కన్నింటికి

కవిరాజ్ పండిట్

దుర్గాదత్త శర్మ

వైద్య వాచస్పతిని సంప్రదించండి

మచిలీపట్నం: 4 నవం (ఉ. 7.30 నుండి సా. 4) ఇంప్రెషన్ హోటల్—పోస్: 16. ఎలూరు: 5 నవంబరు (ఉ. 7.30 నుండి సా. 4) వసంతమహల్ లాడ్జి. పోస్: 902. కాకినాడ: 6 నవం (ఉ. 7.30 నుండి సా. 6) ఉడిపి లాడ్జి, లిటిల్ రోడ్. పోస్: 368. విశాఖపట్నం: 7 నవంబరు (ఉ. 7—30 నుండి మ.1 & సా. 4 నుండి 7వరకు) హోటల్ ఊటీ, డాబాగార్డెన్స్. పోస్: 2493. రాజమండ్రి: 8 నవంబరు (ఉ. 7—30నుండి సా. 5) హోటల్ అన్నపూర్ణ. పోస్: 827. బీమవరం: 9 నవం (ఉ. 7—30 నుండిసా. 5.) శంకరకోట్‌రాబాలాజీస్‌రోడ్ పోస్: 418. విజయవాడ: 10 నవంబరు (ఉ. 7—30 నుండి మ.1& సా. 4 నుండి 7 వరకు) పల్లకి హోటల్, సుమతి బిల్డింగ్, గాంధి నగర్. పోస్: 2386. గుంటూరు: 11నవం (ఉ. 7—30నుండిసా.6)ఉడిపికృష్ణభవన్,స్టేషన్‌రోడ్,పోస్:181 ఏలూరు: 12 నవం (ఉ. 7—30నుండిసా.4) హోటల్ అభినవ్, బి.టి.రోడ్ పోస్:171. నెల్లూరు: 13 నవంబరు(ఉ.7—30 నుండి సా. 4) స్ట్రోమలాడ్జి, కెనరాబ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎదురుగా. పోస్: 376. తిరుపతి: 14 నవంబరు (ఉ. 7—30 నుండి సా. 4 వరకు) బాలాజీలాడ్జి. పోస్: 304. మదనపల్లి: 15నవంబరు (ఉ.7—30నుండి సా.4) జ్యోతిలాడ్జి,సి.టి.ఎం. రోడ్ పోస్: 80 అనంతపురం: 16 నవంబరు (ఉ. 7—30 నుండి సా: 6 వరకు) బృందావన్ లాడ్జి, కమలానగర్. పోస్: 343. కర్నూలు: 17 నవంబరు (ఉ. 7—30 నుండి సా. 4) ఉడ్‌లాండ్స్ హోటల్ పోస్: 220. కడప: 18 నవంబరు (ఉ. 7—30 నుండి సా. 4 వరకు) ట్రావెలర్స్ బంగళా (టి. బి.) నెల్లూరు: 19 నవం (ఉ. 7.—30నుండిసా.4) మణిస్‌మాన్‌షన్ గాంధిరోడ్, పోస్: 1103 ముద్రాసు: 20 మరియు 21 నవంబరు (ఉ. 7—30 నుండి మ 1 & సా. 4 నుండి 7 వరకు) ఉడ్‌లాండ్స్ హోటల్. ఎడ్వర్డ్ ఎలియట్స్‌రోడ్,మైలాపూర్. పోన్: 83111.

పై సెమ్యూలు గుర్తించి వారి అమోఘ వైద్య నలహాలు పొందండి. విషయం కూడా ఆలస్యం కాకుండుటకై విమానంలోనే ప్రయాణము చేయుదురు.

* గుండెజబ్బులు *సరములదుర్బలత్వము *విషరక్తములు * జీర్ణాశయవ్యాధులు *మతిభ్రమ *మూర్ఛ *అతిమూత్రము *శ్వేతకుష్ఠు *భగందరము *ఉబ్బసము *మూలశంఖ * తుంటి నొప్పులు వగైరాలకు. KALPA PHARMACY, Navaratna Chowk, Jullandur City.

KPNP - 12 G

కాలిందా! బర్నాల్ వేయండి



విశిష్టతను కోరువారందరూ

పిరమిడ్ పోర్టులాండ్ సిమెంటునే

ఎన్నుకొనుటకు మూడు ముఖ్యకారణాలు

త్వరితంగా అతి బలిష్టతతోపాటు అత్యధిక శాశ్వత దృఢత్వం:
పిరమిడ్ పోర్టులాండ్ సిమెంటు ఎక్కువ దృఢత్వము కలిగిన సిమెంటు. అందువలన నాల పొదుపైనది. I.S.I (ప్రమాణము)వారు నిర్దేశించిన మూడు సరియు ఏడు రోజుల కనీసపు ఒత్తిడి శక్తికి రెండు రెట్లు అధిక శక్తిని కలిగి యుండుటవలన. తక్కువ సిమెంటు వాడకంతో మీ నిర్మాణ వ్యయమును తగ్గించుకొని ఎక్కువ ప్రయోజనం పొందండి!

శీఘ్రకాలంలో నష్ట్రములు (పట్టుబిరుగులు) విడుదల
పిరమిడ్ సిమెంటుతో అతి శీఘ్రకాలంలో అత్యంత దృఢత్వమును పొందుటవలన నష్ట్రములను (పట్టుబిరుగులను) తొలగించగా నిరుపయోగ చేయవచ్చును. తద్వారా నిర్మాణ కాలవ్యవధి ఎంతో తగ్గుతుంది. ప్రీకాస్ట్ కాంక్రీటు పనులకు పిరమిడ్ సిమెంటు అనువుగా ప్రాయశ్చైనదవి.

సాటిలేని నాణ్యత
మెగ్నీషియం అతి తక్కువగా వుండుటం, తయారీలో రసాయనిక నియంత్రణ, కిల్న్‌లలో బాగా కాల్చబడుటంవల్ల పిరమిడ్ సిమెంటుకు విశిష్టమైన నాణ్యత లభించుచున్నది.
పిరమిడ్ సిమెంటు వాడిన మీ నిర్మాణములు చీటలు, పగుళ్లు లేకుండా అందంగా వుంటాయి.



ఎల్లప్పుడూ పిరమిడ్ సిమెంటునే వాడండి!
అంతర్నిర్మితమైన దృఢత్వమునకు, పొదుపుకు పిరమిడ్ పెట్టినది పేరు

తయారుచేయువారు:
పొన్నాం సిమెంట్స్ & మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
సిమెంటునగరు P.O. బుగ్గాని పల్లి R.S. కర్నూలు జిల్లా. (A.P.)
ఉచిత సాంకేతిక సలహాలకు:
సిమెంట్ సర్వీస్ బ్యూరో "ది గ్రోవ్", తేనాంపేట మద్రాస్-18 కి వ్రాయండి.

PC-5609 R

కాసు బ్రహ్మానందరెడ్డి భాషా శిక్షణా కళాశాల

ముఖ్యమంత్రిచే రు. 12 వేలు విరాళం: విరాళాలకై శ్రీ హరిప్రసాద్ విజ్ఞప్తి

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, నవంబరు 3: శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పేరిట భాషలలో పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణా కళాశాల స్థాపించ తల పెట్టిన విశ్వభారతి ట్రస్టు అధ్యక్షుడు శ్రీ టాకూర్ వి. హరిప్రసాద్‌కు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు 12 వేల రూపాయలు విరాళంగా యిచ్చారు. భారత్‌లోని 14 భాషల బోధనకు అవసరమైన పీఠాలతో దీనిని ఒక చిన్నతరహా విశ్వవిద్యాలయంగా చేయడం జరుగుతుంది.

కుల, జాతి మొదలైన పక్షపాత లేకుండా, ప్రపంచంలోని ఏ ప్రాంతానికి చెందిన వారినైనా ఈ కళాశాలలో చేర్చుకొనడం జరుగుతుంది.

డిసెంబర్ ఆఖరు నాటికి కనీసం 20 లక్షల రూపాయలు సేకరించడానికి కృషి జరుగుతున్నదని, శ్రీ టాకూర్ వి. హరిప్రసాద్ చెప్పారు. జనవరి మొదటి వారంలో శంకుస్థాపనకు ప్రధానిని ఆహ్వానించడం జరుగుతున్నది. నాగార్జునసాగర్ వద్ద బాలబాలికలకు అంతర్జాతీయ నివాస గ్రామీణశిబిరానికి యిందులో ప్రవేశపెట్టి సమైక్యతకు రోహణం చేయడం ఈ పథకం లక్ష్యం. సమగ్ర కృత కోసం, ఎర్రని కళ్ళలను బాధలను విదుల్చాలని, తన ధైర్యం, శక్తి, నోర్మిలలో అనుభవమైన కృషి చేసిన శ్రీ బ్రహ్మానందరెడ్డి పేరిట ఈ సంస్థ నెలకొల్పుతుండడం సముచితం.

ప్రజల సహకారం, అనుదార్యంతో ఈ కల నిజం కావాలని, శ్రీ హరిప్రసాద్ విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ ప్రయత్నంతో సహకరించవలసిందిగా కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావును, రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావును, పెక్కు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులను, దేశంలో గల వివిధ విద్యా విషయక ధర్మ సంస్థలకు చెందిన దాతలను కోరడం జరుగుతున్నది.

విరాళాల కోసం దాతలందరినీ కోరడంతో పాటు, బొంబాయి, ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర పరిశ్రమలోని వారి సౌజన్యంతో సాంస్కృతిక ప్రదర్శనాల పరంపర ఏర్పాటుకు కూడా పథకం చేయబడుతున్నది. ఏర్పాట్లు ఖరారు చేయడానికి నవంబర్ 2వ వారంలో సమావేశం ఏర్పాటు చేయబడుతున్నది. చలన చిత్రాలకు, రాజకీయాలకు చెందిన ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

పవిత్రమైన ఈ పథకానికి సహకరించి, దానిని దిగ్విజయం చేయవలసిందని శ్రీ హరిప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు, వివిధ విశ్వవిద్యాలయాలకు, సంస్థలకు చెందినవారికి యిందులో ప్రవేశపెట్టి సమైక్యతకు రోహణం చేయడం ఈ పథకం లక్ష్యం. సమగ్ర కృత కోసం, ఎర్రని కళ్ళలను బాధలను విదుల్చాలని, తన ధైర్యం, శక్తి, నోర్మిలలో అనుభవమైన కృషి చేసిన శ్రీ బ్రహ్మానందరెడ్డి పేరిట ఈ సంస్థ నెలకొల్పుతుండడం సముచితం.

ప్రజల సహకారం, అనుదార్యంతో ఈ కల నిజం కావాలని, శ్రీ హరిప్రసాద్ విజ్ఞప్తి చేస్తున్నారు.

కర్నూలు జిల్లా

అభివృద్ధి కేంద్రంచే రు 2 కోట్లు మంజూరు

కర్నూలు, నవంబరు 3: వర్తమాన ఆర్థిక సంవత్సరం నుంచి నాలుగు సంవత్సరాలలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల క్రింద కర్నూలుజిల్లాకు రెండు కోట్ల రూపాయలు కేంద్రం కేటాయించింది.

గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ సప్లయికి కమ్యూనికేషన్లు వగైరాలకు ఒక కోటి రూపాయలు కూడా కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టరు శ్రీ జయభారతరెడ్డి పేర్కొన్నారు.

కార్మికులకు పనిపాటలు కల్పించే అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం యివ్వడం జరిగిందన్నారు. రోటరీక్లబ్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. వివిధ ప్రాంతాలలో గల అవకాశాల పరిశీలన జరుగుతున్నదన్నారు.

మన తెలుగులో మంచి కథా చిత్రాలే నటంలేదు....

అయ్యా.... ఆపండి ! మీరింకా శ్రీదేవి నినా చూడలేదు అనుకొంటా! వెళ్ళి చూడండి!

పుస్తకం

"విజ్ఞానం - విశ్వకత" మానవుని విజ్ఞానం విశ్వ రహస్యాలను చేదించి యాతనిని విశ్వకర్త దగ్గరకు జేర్చగల దని సోదాహరణంగా వివరిస్తుంది పాత్రం. ఉచిత వ్రతులకు క్రింది అడ్రసుకు వ్రాయండి పోస్టు బాక్సు నెం. 1588 సికింద్రాబాద్-3

ఉచితము: ఉచితము

తెల్లమచ్చలు

అన్నిరకముల మచ్చలను, ఎరుపురంగును మా ప్రఖ్యాత SOMRAJI మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలురంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసామందు ఉచితముగా పంప బడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:

Western Indian Co , (V-N.)
P O. Katri Sarai (Gaya)

రేపే

ఉదయం 10 గం॥ 5 ని॥ లకు ప్రారంభం!

పద్మశ్రీ ప్రొడక్షన్స్

అల్లుడే మేనల్లుడు

ఈ బిగువ కేంద్రములలో

విజయవాడ	లక్ష్మీ టాకీస్
గుంటూరు	సరస్వతీ పిక్చర్ పాలెస్
విశాఖపట్నం	అలంకార్ థియేటర్
నెల్లూరు	శేష్ మహల్
కాకినాడ	మినర్వా టాకీస్
రాజమండ్రి	కుమారి పిక్చర్ పాలెస్
విజయనగరం	వెంకటేశ్వర టాకీస్
భీమవరం	వెంకట్రామా టాకీస్
ఏలూరు	కేపిరి పిక్చర్ పాలెస్
మచిలీపట్నం	మినర్వా టాకీస్
తెనాలి	రత్నా టాకీస్
గుడివాడ	నీలామహల్
రామచంద్రపురం	కిశోర్ టాకీస్
అనకాపల్లి	ప్రమీలామహల్
తణుకు	పద్మశ్రీ పిక్చర్ పాలెస్
ఒంగోలు	వెంకటేశ్వర పిక్చర్ పాలెస్
బీరాల	హోహన్ థియేటర్
తాడేపల్లిగూడెం	వెంకట్రామా థియేటర్
హైదరాబాద్	వెంకటేశ్వర
నిజామాబాద్	అలంకార్ థియేటర్
వరంగల్	నటరాజ్ థియేటర్
ఖమ్మంమెట్టు	అంబే పిక్చర్ పాలెస్
నిజామాబాద్	విజయా సినిమా
మెహబూబ్‌నగర్	థియేటర్ నటరాజ్
తిరుపతి	రామరాజు టాకీస్
కర్నూలు	టాకీస్
బళ్ళారి	సంఘం థియేటర్

కడప — రమేష్ థియేటర్, అనంతపూర్ రఘువీర టాకీస్
శ్రీకాకుళం — మురళీ టాకీస్

నేతాజీ విమానం మాలిపోలేదు

— డా॥ సిన్హా వివరణ

కలకత్తా, నవంబరు 3 : 1945 ఆగస్టు 18వ తేదీన నేతాజీ ప్రయాణం చేసిన విమానం ప్రమాదానికి లోనై కూలిపోలేదని, నేతాజీ మృతిపై వివారణ జరిపి 1964లో షా నవాజు సంఘం ప్రమరించిన పాటోలు తప్పుడు పాటోలనీ కాంగ్రెసు మాజీ ఎం.పి. విదేశాంగశాఖలో అధికారిగా పనిచేసి రిటైర్ అయిన డా. సత్యనారాయణ సిన్హా నేడు నేతాజీ మృతిపై వివారణ జరుపుతున్న సంఘం ఎదుట పాక్ష్యం యిస్తూ పేర్కొన్నారు.

నేతాజీ మృతిపై వివారణ జరుప నిమిత్తం కేంద్రం నియమించిన ఖోస్లా సంఘం వారు నేడు యిచ్చట వివారణ ప్రారంభించారు.

సోవియట్ యూనియన్‌లోని వ్లాడిమిర్ జైలులో నేతాజీ కైదీగా ఉన్న విషయం తమకు తెలిసి ఆయనను విడిపించవలసిందిగా జవహర్‌లాల్ నెహ్రూను కోరామనీ, అయితే ఆయన దానిని ఖాతరుచేయనందున 1951లో విదేశాంగశాఖనుండి రాజీనామా చేశామనీ డా. సిన్హా పేర్కొన్నారు.

బోరిస్ పాస్టర్‌నాక్ వర్గానికి చెందిన ఒక రష్యన్ రాయబారి తమకు లేఖ వ్రాస్తూ రష్యా జైలులో నేతాజీ బందీగా ఉన్న విషయం తెలిపారని కూడా డా. సిన్హా వెల్లడించారు.

తాము సోవియట్ యూనియన్‌లో రచయితల సుండలిలో సభ్యుడైనందున తాము రష్యన్ రచయితలతో సంబంధాలు కలిగి నట్లు డా. సిన్హా చెప్పారు.

నేతాజీ భారతదేశం తిరిగి రావాలని కోరు తున్నారని దీనికి ప్రధాని నెహ్రూ ప్రయత్నం చేయాలని కూడా నేతాజీ కోరుతున్నారని ముద్దరు చైనీయులు నాంకిన్‌లోని భారత అధికారికి బ్రిగేడియర్ టక్కర్‌కు చెప్పారు. ఆ విషయం తమకు తెలియగానే తాము నెహ్రూతో చెప్పినట్లు డా. సిన్హా పేర్కొన్నారు.

—:o:—

శ్రీకాకుళంలో క్షేత్రప్రచార విభాగం

శ్రీకాకుళం, నవంబరు 3 : కేంద్ర సమాచారశాఖ క్షేత్ర ప్రచార విభాగానికి ప్రాంతీయ అధికారి శ్రీ బి. ఎస్. మూర్తి ప్రారంభోత్సవం జరిపారు. పౌర సమాచార గోష్ఠికి తానన సభ్యుడు శ్రీ సిమ్మ జగన్నాథం ప్రారంభోత్సవం జరిపారు. పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ ఛప్పిరి వెంకట్రావు అధ్యక్షత వహించారు. శ్రీకాకుళం జిల్లాకు క్షేత్ర ప్రచార విభాగంవల్లగల ప్రయోజనాలను శ్రీ బి. ఆర్. శాస్త్రి వివరించారు.

కవి సమ్మేళనానికి శ్రీ సి. వి. ఎస్. రావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీకాకుళం ఆర్. డి. ఓ. శ్రీ ఐ. నరసింహారావు అధ్యక్షత వహించారు. దేశం అభివృద్ధి చెందడానికి జాతీయ సమైక్యత, కుటుంబ నియంత్రణ అవసరమని ప్రాంతీయ అధికారి శ్రీ బి. ఎస్. మూర్తి పేర్కొన్నారు. శ్రీయుతులు ఎ. వి. రమణ, ఎ. ఎల్. నారాయణాచార్యులు, సి. కృష్ణదాసు, టి. వి. శివరావు, డి. నరసింహమూర్తి, ఎన్. సుబ్బారావు, ఎం. కృష్ణమూర్తి, రుద్రేశ్వర భగీరదీరావు, మున్సిపల్ మేజిస్ట్రేట్ ఎం. వెంకటేశ్వర్లు, విశాఖపట్నం క్షేత్ర ప్రచార శాఖ అధికారి టి. పైడియతి జాతీయ సమైక్యతపైన, కుటుంబ నియంత్రణపైన కవితాగానం చేశారు. (స్వ.వి.)

కట్లేరు నదిపై వంతెన

ప్రభుత్వంచే మంజూరు

ఖమ్మం, నవంబరు 3 : మధిర—ఎర్రుపాలెం రోడ్డుపై కట్లేరు నదికి వీణవోలుపద్ద వంతెన నిర్మాణానికి ఆంధ్రప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు ఇక్కడ అధికారపూర్వకంగా తెలిసింది. ఈ వంతెన నిర్మాణానికి రు. 16.5 లక్షలు ఖర్చు కాగలదని అంచనా, ఈ వంతెన వల్ల మధిర పట్టణానికి, విజయవాడకు మధ్య 60 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.

వర్తమాన సంవత్సర బడ్జెట్‌లో ఇందు నిమిత్తం రు.1 లక్ష కేటాయించారు. ఈవంతెనకు అవసరమైన స్తంభాలకు సంబంధించి ప్రయోగాత్మకమైన తవ్వకపు పనులు చురుకుగా సాగుతున్నాయి.

ధవళేశ్వరంలో

రాజమండ్రి, నవంబరు 3 : ధవళేశ్వరంలో స్టేటు బ్యాంకు శాఖకు పబ్ లైబ్రరీకు శ్రీ ఉజ్జ్వల కాంతరే ప్రారంభోత్సవం గావించారు. రాజమండ్రి ఏజెంటు శ్రీ జి. వి. సుబ్బయ్య స్వాగతం చెప్పారు.

కరాచీలో పోలెండ్ మంత్రి హత్యోదంతం

పూర్తి వివరాలు తెలియపరచాలని పాకిస్తాన్‌కు పోలెండ్ ప్రభుత్వం విజ్ఞప్తి

వార్సా, నవంబరు 3 : కరాచీ విమానాశ్రయంలో ఈ నెల ఒకటవ తేదీన పోలెండ్ విదేశాంగ శాఖ ఉపమంత్రి జిగ్ ఫ్రిడ్‌వాల్ట్ యాక్ లారీ డీకొన్న సంఘటనలో మరణించారు.

ఈ సంఘటన జరగడానికి గల కారణాలను పాకిస్తాన్ ప్రభుత్వం తమకు విశదీకరించగలదని తాను ఆశిస్తున్నట్లు పోలెండ్ అధ్యక్షుడు మార్షల్ మారియన్ స్పుయిచాల్‌స్కీ నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

మార్షల్ స్పుయిచాల్‌స్కీ నిన్న మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు. పాకిస్తాన్‌లో అధికార పర్యటన జరుపడానికి ఈయన రావల్పిండి వెళ్ళి రెండురోజుల తర్వాత కరాచీ సందర్శనకు రాగా కరాచీ విమానాశ్రయంలోపై దుర్ఘటన జరిగింది. అందుచేత తమ విదేశాంగ శాఖ ఉపమంత్రి బపుతికదేహంతోపాటు వెంటనే ప్రత్యేక విమానంలో బయలుదేరి వార్సాకు తిరిగి వచ్చారు.

పోలెండ్ అధ్యక్షుడు వార్సాకు తిరిగిరాగానే అధికారయుతంగా ఈ క్రింది ప్రకటన చేశారు :

పోలెండ్ విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ వాల్నియాక్ కరాచీ విమానాశ్రయంలో మొన్న హత్య కావింపబడినారు. పాకిస్తాన్ ఎయిర్‌లైన్స్‌గుర్తులు గల ఒకలారీ వచ్చిపోతున్న దవుత్యోద్యోగులు నిలబడివున్న బృందం వైపు దూసుకు వచ్చి డీకొన్నది. ఈ దుర్ఘటనలో శ్రీ వాల్నియాక్, మరి కొందరు మరణించారు.

పాకిస్తాన్ ఈ సంఘటనపై దర్యాప్తు జరిపించిన తర్వాత వాస్తవ సమాచారాన్ని మాకు పంపగలదని ఆశిస్తున్నాను.

వార్సా విమానాశ్రయంలో శ్రీ స్పుయిచాల్‌స్కిని కలుసుకొనడానికి పోలెండ్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు వ్లాడిస్లావ్ గోములాక్ ప్రభృతులు వచ్చారు.

—:o:—

బూరగం అగ్నిబాధితులు

ప్రత్యేక సహాయం — శ్రీ లచ్చన్న విజ్ఞప్తి

సోంపేట, నవంబరు 3 : బూరగం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 12 గృహాలు దగ్ధమైనాయని రాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ జి. లచ్చన్న ఒక ప్రకటనలో పేర్కొంటున్నారు.

ప్రమాదం సంభవించి వారంరోజులు దాటినా బాధితులకు పునరావాసం కల్పించక పోవడం విచారకరమన్నారు.

ప్రతి కుటుంబానికి రు. 50 చొప్పున ప్రభుత్వంవారి సహాయాన్ని తాపిల్దారు పంపిణీ చేసినా వారు తిరిగి తమ గృహాలు నిర్మించుకునే స్థితిలో లేదన్నారు. ప్రజల దయా దాక్షిణ్యాలకోసం వారు గ్రామాల వెంట ముష్టి ఎత్తుతున్నారు.

అందువల్ల శ్రీకాకుళం జిల్లా కలెక్టరు బాధితులకు తిరిగి యిళ్లు ఏర్పాటు చేయక దానికి ప్రత్యేక గ్రాంటులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

కొత్త కాంగ్రెస్

న్యూఢిల్లీ, నవంబర్ 3: కొత్తకాంగ్రెస్‌కు చెందిన వివిధ సంఘాల కార్య నిర్వాహకుల ఎన్నికలు జనవరి నెలాఖరు లోగా ముగియగలవని భావిస్తున్నారు. అసలు కార్యక్రమం ప్రకారం డిసెంబర్ 26 లోగా ఈ ఎన్నికల పూర్తి కావలసి వున్నది. తాము పార్లమెంటు సమావేశాలలో పుంజుకొబట్టి ఎన్నికలు మరుసటి వేయాలని పలువురు ఎం. పి. ల కోరారని అధిష్టాన వర్గం త్వరలోనే ఒక నిర్ణయాన్ని తీసుకోగలదని తెలుస్తోంది.

పశ్చిమ గోదావరిలో 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

— కలెక్టరు ప్రకటన

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, నవంబరు 3 : పశ్చిమగోదావరి జిల్లాలో భారత ప్రభుత్వంవారు నిర్ణయించిన కనీస ధరలకు పాత, కొత్త వరిధాన్యాన్ని కొనడానికి, ప్రభుత్వ ఆపరసంస్థవారు 17 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఉమాపతి ప్రకటించారు. ఆ కేంద్రాలు ఏలూరు, పూళ్ళు, నరసాపురం, మొగల్తూరు, పాలకొల్లు, అకివీడు, ఉండి, భీమవరం, శృంగవృక్షం, అత్తిలి, పెరవలి, పెనుమంట్ర, గణపవరం, తాడేపల్లిగూడెం, నిడదవోలు, చింతలపూడి, పోలవరం. ఈ కేంద్రాలలో రైతులు వేసికొనివచ్చిన ప్రమాణికమైన వరిధాన్యానికి క్వింటాలు 1కి ఈ క్రింది ధరలు ఇవ్వబడుత వన్నారు.

మరీ సన్నధాన్యం (సూపర్ ఫైన్) కొత్తది రు. 72/—, పాతది రు. 70/—సన్నరకాలు (ఫైన్) కొత్తది రు. 61, పాతది రు.55/- అక్కుళ్లు కొత్తది రు. 51/—, పాతది రు. 47/—యితర రకాలు కొత్తది రు 49/—, పాతది రు. 46/—

ధాన్యం కోసుగోలు కేంద్రం నుండి, అహార సంస్థ వారిగోదాములకు కొన్ని ధాన్యత చేరవేసినందుకు అహార సంస్థ వారు ఉచితమని నిర్ణయించిన బండి కిరాయిలు కూడా చెల్లించబడును.

మహారాజ కళాశాల

విజయనగరం-2

ఈ కళాశాల శతవార్షికోత్సవములు 1971 జనవరి చివరి వారమున జరుగును. పూర్వ విద్యార్థులు ఈ కళాశాలలోని తమ విద్యాభ్యాసవివరములనుజీవిత సంగ్రహమును డాక్టర్ కె. భాస్కర రామమూర్తి, విజయనగరం—2 వారికి పంప కోరుచున్నాము.

భూరి విరాళములను శ్రీ యు. కృష్ణ మోహన్, కోశాధికారి, మహారాజ కళాశాల శతవార్షికోత్సవ సంఘం, విజయనగరం—2 నకు దయచేసి పంప ప్రార్థన.



SEASONAL OFFER EXTENDED UPTO 30—11—70
Offering with New attractive devices
ROYAL ENFIELD SHERPA 175



వివరములకు సంప్రదించండి

డిస్ట్రిబ్యూటర్సు — ఫోన్ : 3498
పద్మజా కమ్యూనికేషన్స్ కార్పొరేషన్
(హెచ్ ఒ.) లబ్బీపేట — విజయవాడ-2
బ్రాంచి : కొత్తపేట, గుంటూరు.

కడప — రమేష్ థియేటర్, అనంతపూర్ రఘువీర టాకీస్
శ్రీకాకుళం — మురళీ టాకీస్

ఫ్రెంచి ధోరణి పార్టీలకు నాంది
బీహైవ్ బ్రాందీ!

భారతదేశ మంతటా ఇప్పుడు లభించే ఫ్రెంచి బుకే బ్రాందీ ఇది ఒక్కటే

ఫ్రాన్సులో శతాబ్దం పైగా బీహైవ్ బ్రాందీకి ప్రఖ్యాతి తెచ్చిన మజాగల రుచి చక్కని ఫ్రెంచి ద్రాక్షపండ్లలో నుంచి లభిస్తుంది

ప్రగాఢమైన స్నేహాలు బీహైవ్ బ్రాందీ అంబర్ తీలుగులలో ప్రత్యక్షమైనాయి. మీ స్నేహితులతో ఆనందించండి. స్వచ్ఛంగా గాని లేక శాఖ్ లెయిల్స్‌తో గాని. భోజనానికి ముందైనా లేక తర్వాతైనా సరే. బీహైవ్ బ్రాందీని ఫ్రెంచి వారు 'అల్వాంతే లైవ్' అని అంటారు.

ఫ్రాన్సు నుంచి దిగుమతి చేయబడిన హైబుకే బ్రాందీ శాస్నెట్‌తో మేళవించబడి ఇప్పుడు బీహైవ్ బ్రాందీ భారతదేశంలో తయారు చేయబడుతున్నది. వంద సంవత్సరాలకు పైగా ఫ్రెంచివారు చాసోహం అంటున్న మజా రుచి కల్పించేందుకు. మీ స్నేహ పూర్వక పార్టీలకు మైమరిపించే అప్యాయత తోడుగలదు.

బీహైవ్ బ్రాందీ
రుచితో ఫ్రాన్సులో మీ విహారం.

ASP/BH-2A

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor : S. Sambhu Prasad. Phone : Vijayawada 5467 — 5226

3 వ వారం



ఒక అంతస్తుకు మించిన డబ్బు సంపాదించి పిల్లలకిచ్చిన ప్రతి తండ్రి మహాపాపి! వాళ్లకు సంపాదించవలసిన అవుసరమూ వుండదు - యిచ్చిన డబ్బు విలువా తెలియదు యీ సత్యస్వరూపం

యన్.టి.ఆర్.ఎస్టేట్ పాడ్యక్షన్స్ యూనిట్ సమర్పించు

కోడలు దిద్దిన కాపురం

డైరెక్షన్: యన్.టి.రామారావు B.A.

నిర్మాత: త్రివిక్రమరావు దర్శకత్వం: డి.యోగానంద్

పంపిణీదారులు: ఆంధ్ర ఏడెడ్ విజయా పిక్చర్స్ కైలాంశ్రీ సినీనేత ఆర్ట్ పిక్చర్స్

STUDIO KALPA

విజయవాడ శ్రీ దుర్గాకళామందిరంలో 5.11.70 దయం ఆట కలదు.